సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 23-8-2017

ఉద్యోగులకు వృత్తి నైపుణ్యం అవసరం

- తోటివారితో సమన్వయంతో వ్యవహరించాలి
- ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ఎంతో ముఖ్యం
- శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

- పాల్వంచ

16 లో

గలగల..జలకళ



తొణికిసలాడుతున్న సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు

- నిండుకుండలా గోదావరి బేసిన్
- పొంగిపొర్లుతున్న తాలిపేరు, కిన్నెరసాని
- జిల్లాలో 2427 చెరువుల్లోకి చేరిన నీరు
- మురిసిపోతున్న రైతులు



అలుగు దాటి ప్రవహిస్తున్న అశ్వారావుపేటలోని వెంకమ్మ చెరువు

కొత్తగూడెం: గోదావరి బేసిన్‌లో జలకళ ఉట్టిపడుతోంది. దీని పరిధిలోకి వచ్చే పలు చెరువులు నిండుకుండలా మారాయి. ఇటీవల మూడు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పలు చెరువుల్లోకి నీరు చేరింది. దీంతో అలుగులు పారుతున్న చెరువుల 'గలగల' సవ్వడితో రైతన్నలు మురిసిపోతున్నారు. జిల్లాలోని కిన్నెరసాని, తాలిపేరు జలశయాలు సైతం నిండుకుండల్లా మారడంతో ఓవర్ ఫ్లో నీటిని దిగువ ఉన్న గోదావరి నదిలోకి వదులుతున్నారు. పంటలకు దన్నుగా నిలిచే నీరు చేరడంతో ఖరీఫ్ సాగు పనులను పూర్తి స్థాయిలో చేపట్టారు.

గోదావరి బేసిన్‌లో 2427 చెరువులు..

రాష్ట్రంలో గోదావరి బేసిన్ పరీవాహక ప్రాంతంలో మొత్తం 20, 814 చెరువులు ఉన్నాయని

మిగతా 2వ పేజీలో▶

నాగినేనిప్రోలులో గుడిసె కూడా సరిగా లేకున్నా మరుగుదొడ్డి నిర్మించుకున్న దృశ్యం



- లక్ష్యసాధన దిశగా అడుగులు
- బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలకు కృషి
- నేడు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సమరభేరి

టార్గెట్ ఓడీఎఫ్



బూర్గంపాడు: స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ సాధన దిశగా జిల్లా అధికార యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు అంతంత మాత్రంగా సాగిన స్వచ్ఛత కార్యక్రమాలు ఇకపై పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సాధన కోసం అధికారులు

మిగతా 2వ పేజీలో▶

హెల్ప్‌లైన్ 181

- 24గంటలూ మహిళల ఫిర్యాదుల స్వీకరణ
- మగువల రక్షణకు ఎన్నో చట్టాలు

11 లో

8 లో మినీ FOCUS

గలగల.. జలకళ


మణుగూరు మండలంలోని సమితి సింగారం చెరువు

▶మొదటి పేజీ తరువాయి

అధికారుల అంచనా. ఇందులో 2427 చెరువులతో భద్రాద్రి జిల్లా ప్రథమ స్థానంలో, 2075 చెరువులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ద్వితీయ స్థానంలో ఉన్నాయి. గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో అన్ని చెరువుల్లోకీ నీరు చేరింది. ఆగస్టు 22 వరకు అధికారుల లెక్కల ప్రకారం.. 44 చెరువుల్లో 25 శాతం, 40 చెరువుల్లో 25–50 శాతం, 34 చెరువుల్లో 50–75 శాతం, 1928 చెరువుల్లో 75–100 శాతం నీరు చేరింది. 381 చెరువులలో అలుగు దాటి నీరు ప్రవహిస్తోందని నీటి పారుదల శాఖ అధికారులు చెపుతున్నారు. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు నీటి సామర్థ్యం 345 ఎంసీఎఫ్‌టీ కాగా ప్రస్తుతం 280 ఎంసీఎఫ్‌టీగా ఉంది. జిల్లాలోని అశ్వారావుపేట, మణుగూరు, గుండాల, ఇల్లెందు, ములకలపల్లి తదితర మండలాల్లో గల పెద్ద చెరువులు అలుగులను దాటి ప్రవహిస్తున్నాయి. అశ్వాపురం మండలంలో అధికా రుల లెక్కల ప్రకారం 4 వేలు, అనధికారంగా 10 వేల ఎకరాలకు సాగునీరందించే తుమ్మల చెరువు నీటి సామర్థ్యం 23 అడుగులు కాగా ప్రస్తుతం 13 అడుగులు మాత్రమే నమోదయింది. జిల్లాలో ఉన్న చెరువులన్నింటిలోనూ ఆశించిన మేరకు నీటిమట్టం నమోదవుతున్నా.. ప్రధాన చెరువుగా భావించే అశ్వాపురం మండలంలో తగిన వర్షపాతం నమోదు కాకపోవటంతో ఆ మండల రైతులు నిరుత్సాహపడుతున్నారు.

నిండు కుండల్లా కిన్నెరసాని, తాలిపేరు..

జిల్లాలో 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే తాలిపేరు, 10 వేల ఎకరాలకు సాగునీటిని అందించే కిన్నెరసాని ప్రాజెక్టులు ఉన్నాయి. నిరంతరాయంగా కురిసిన వర్షం కారణంగా ప్రధాన జలాశయాల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. దీంతో కిన్నెరసాని, తాలిపేరు ప్రాజెక్టులు నిండుకుండల్లా మారా యి. ఈ ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో అధికంగా ఉండడంతో నీటిని కిందికి వదులుతున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం 406.10 అడుగులకు చేరుకుంది.

గత శని, ఆదివారాల్లో మొదట మూడు గేట్లు, తర్వాత ఒక గేటు ఎత్తి రెండు దఫాలుగా 11000 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుతం 73.20 మీటర్లుగా నమోదైంది. ఇందులో ప్రస్తుతం 3,996 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. అవుట్‌ఫ్లో 3,996 క్యూసెక్కులు ఉండేలా 3 గేట్లను 2 అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువ ఉన్న గోదావరి నదిలోకి వదిలారు.

చెరువుల్లో ఆశాజనకంగా నీరు



జిల్లాలో ప్రస్తుతం చెరువుల్లో నీటి సామర్థ్యం ఆశాజనకంగా ఉంది. గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలతో చెరువులు నిండాయి. మిషన్ కాకతీయ ద్వారా చేపట్టిన పనులతో గతంలో కంటే చెరువుల్లోకి అదనంగా 10 టీఎంసీల నీటి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది. దీంతో సాగు అధికం అయ్యే అవకాశం ఉంది. జిల్లాలో ఉన్న చెరువుల నీటి నిల్వ సామర్థ్యం 103 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 95 టీఎంసీల కంటే అదనంగానే నీరు చేరింది.

– వెంకటేశ్వరరెడ్డి, నీటి పారుదల శాఖ ఈఈ

విద్యుత్ లైన్ నిర్మాణాన్ని నిలిపివేయాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

జూలూరుపాడు: పడమటనర్సాపురం గ్రామంలో నివాసాల ముందు నిర్మిస్తున్న 33 /11 కేవీ విద్యుత్ లైన్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపి వేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మో ర్చా ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు సత్యనారా యణ మాట్లాడుతూ నివాసాలపై నుంచే విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంతోప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ కంపెనీ వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామస్తులు టి.నవీన్‌కుమార్,డి.భూషణ్ కుమార్, దుర్గాప్రసాద్, కె.శేషు,సంతోష్, రాజేష్, జానీ పాల్గొన్నారు.

టార్గెట్ ఓడీఎఫ్

▶మొదటి పేజీ తరువాయి

లక్ష్యాలను నిర్దేశించారు. మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలను చైతన్యం చేయటంతో పాటు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నారు. భద్రాద్రి కొత్తగూడేన్ని 2018 డిసెంబర్ నాటికి ఓడీఎఫ్ (బహిరంగ మలవిసర్జన రహిత)జిల్లాగా ప్రకటించాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించారు. జిల్లాలోని 23 మండలాల్లో గ్రామాల వారీగా మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి, వారికి వెంటనే స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్డి మంజూరు చేస్తారు. నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. స్థానిక ప్రజాప్రజాప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మండలాల వారీగా డేటా తయారుచేసి లక్ష్య సాధనకు గ్రామాల వారీగా నిర్ణీత గడువు విధించారు. మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే ఆ కుటుంబానికి ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. ఆసరా పింఛను, ఆహార భద్రత కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకునే వారికి తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉన్నట్లు గ్రామపంచాయతీ నుంచి ధ్రువీకరణ పత్రం సమర్పించాలనే నిబంధన విధించాలని అధికారులు యోచిస్తున్నారు.

నేడు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సమరభేరి...

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఓడీఎఫ్ సాధనకు బుధవారం జిల్లాలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వర్క్‌షాప్ అండ్ ఓరియేంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సమరభేరిగా నామకరణం చేశారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సాధనకు మండల, గ్రామస్థాయిలలో అధికారులకు టార్గెట్‌లను విధించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారు.

నిర్ణీత గడువులో లక్ష్యాన్ని చేరుకోవాలి

నిర్ణీత గడువులోగా అయా గ్రామాలను ఓడీఎఫ్‌గా చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహించేందుకు తగిన సహకారం అందించాలి. ఈ విషయంలో జిల్లా రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండేలా అందరం సమన్వయంతో పనిచేద్దాం. 2018 నాటికి జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చుదాం.

– జగత్‌కుమార్‌రెడ్డి, డీఆర్‌డీఓ

ఉద్యాన మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

కొత్తగూడెంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఉద్యాన శాఖ ద్వారా మొదటి తెలంగాణ ఉద్యాన మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా ఉద్యానవన శాఖాధికారి మరియన్న, డీఆర్‌డీఓ జగత్‌కుమార్‌రెడ్డితో కలిసి ఉద్యాన మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 27 నుంచి 31 వరకు హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లోగల పీపుల్స్ ప్లాజాలో తెలంగాణ ఉద్యాన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలను అనుమతిస్తారని, ప్రవేశం ఉచితంగా ఉంటుందని చెప్పారు.

కన్నీటి సాగు.. కాటికి పంపింది



ఎదుగూబొదుగూ లేని తన పత్తి చేను నుంచి విగతుడిగా బయటకు వెళుతున్న బాబయ్య

వ్యవసాయం కలిసిరాలేదు..
పెట్టుబడులైనా మిగల్లేదు..
అప్పులు తీరలేదు..
కొడుకులకేమీ ఇవ్వలేదు..
భవిత చీకటైంది..
బతుకు భారమైంది..
మిగిలింది వేదన..
ఒకటే రోదన..
చావే శరణ్యమనుకున్నాడు..
బావిలోకి దూకాడు..
కన్నీటి సాగు..
కాటికి పంపింది



మృతదేహంపై పడి రోదిస్తున్న కుటుంబీకులు

కారేపల్లి(వైరా):

కష్టాల సాగు.. ఓ రైతును కాటికి పంపింది. అప్పుల బాధ భరించలేక, సాగు నష్టాన్ని జీర్ణించుకోలేక, 'నకిలీ' మోసాన్ని తట్టుకోలేక, కన్న బిడ్డలకు భూమి ఇవ్వలేదన్న వేదన.. ఆ బడుగు రైతును ఇన్ని సమస్యలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. అరవయ్యేళ్ల ఆ వృద్ధ రైతు తల్లడిల్లాడు.. తట్టుకోలేకపోయాడు.. తనువు చాలించాడు.

- అతడి పేరు దేగల బాబయ్య, వయసు 68 సంవత్సరాలు. గిద్దెవారిగూడెం (గొల్లగూడెం) గ్రామ రైతు. నాలుగెకరాల భూమి. ఇదే అతని ఆస్తి. రెండెకరాల్లో పత్తి సాగు చేశాడు. మరో రెండెకరాల్లో సాగుకు పెట్టుబడి లేదు. చేసేదేమీ లేకపోవడంతో బీడు పెట్టాడు. రెండెకరాల్లో చేపట్టిన సాగు మూడేళ్లు గకలిసి రావడం లేదు. అప్పటికే నెత్తిపై మూడులక్షల రూపాయల అప్పుల కుంపటి.
- పుండుపై కారం చల్లినట్టుగా.. అసలే కష్టాల కడలిని ఈదుతున్న బాబయ్యకు నకిలీ పత్తి విత్తనాల రూపంలో మరో కష్టమొచ్చి పడింది. పత్తి పంట ఎదుగుదల నిలిచిపోయింది. ఆ పంటను చెడగొట్టాడు. మళ్లీ పత్తి విత్తనాలే నాటాడు. ప్చ్.. మళ్లీ అదే పరిస్థితి. చుట్టుపక్కల రైతుల చేనులన్నీ ఏపుగా పెరుగుతున్నాయి. తన చేను ఒక్కటే చెడింది, కలుపు కూడా విపరీతంగా పెరిగింది. బాబయ్య తట్టుకోలేకపోయాడు.
- బాబయ్యకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరికీ పెళ్లిళ్లయ్యాయి. నలుగురు కుమారుల్లో పెద్ద కుమారుడు అనారోగ్యంతో చనిపోయాడు. మిగిలిన ముగ్గురు కుమారులు ఆ తండ్రి నుంచి సెంటు భూమి కూడా ఆశించలేదు. వారంతా అదే ఊళ్లో భూమిని కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్నారు.
- ''కొడుకులకు భూమి పంచివ్వకపోతిని. చివరికి వీళ్లకు అప్పులే మిగిల్చి వెడతానేమో. ఓరి దేవుడా..! నేనేమి పాపం చేశానయ్యా..? నన్నిలా ఎందుకు చేశావయ్యా..?'' అంటూ, భార్య వెంకటనర్సమ్మ వద్ద నాలుగు రోజుల నుంచి చిన్న పిల్లాడిలా రోదిస్తున్నాడు.



బావి నుంచి మృతదేహాన్ని తీస్తున్న గ్రామస్తులు

- బాబయ్య మనసు చెదిరింది.. తల్లడిల్లాడు.. తట్టుకోలేకపోయాడు.. బతుకే వ్యర్థమనుకున్నాడు.. మంగళవారం మధ్యాహ్నం తన చేను వద్దకు వెళ్లాడు. అక్కడున్న బావి వద్దకు చేరుకున్నాడు.
- చిన్న కొడుకు సత్యనారాయణ, కౌలు భూమి కూడా తండ్రి బాబయ్య భూమి పక్కనే ఉంది. మంగళవారం మధ్యాహ్నం.. చేను పనుల్లో సత్యనారాయణ నిమగ్నమయ్యాడు. కొంచెం దూరంలోనే తన తండ్రి ఉన్నాడన్న విషయం అతడికి తెలియదు.
- 'గోవిందా.. గో...విందా..' – పెద్దగా కేక. దేవుడిని తల్చుకుంటూ తన్మయత్వంతో నామస్మరణం కాదు. భయంతో.. బాధతో వేసిన చావు కేక. సత్యనారాయణ మనసుకు ఇలాగే అనిపించింది..! నాన్న.. అది నాన్న గొంతు..?! ఆ వెంటనే.. బావిలోని నీళ్లలో ఏదో పడినట్టుగా దభీమని శబ్దం. ఒక్క ఉదుటున బావి వద్ద చేరుకున్నాడు.
- ''ఓ నానో.. ఓ నానో..'' సత్యనారాయణ నోటెంట గావు కేకలు. చుట్టుపక్కల రైతులు పరుగెత్తుకొచ్చారు. సుమారు ఆరు కండెల వరకు నీళ్లున్న ఆ బావిలోని నీటి అడుగున బాబయ్య శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయాడు. అందరూ కలిసి సుమారు నాలుగు గంటల పాటు ఆ బావిలో గాలించారు. మృతదేహాన్ని బయటకు తీశారు. ఊర్లోకి తీసుకెళ్లారు.
- బాబయ్య మృతదేహంపై పడి భార్య, కొడుకులు, బిడ్డలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చూపరులను.. ప్రధానంగా బాబయ్య వంటి ఆ ఊరి అనేకమంది నిరుపేద రైతుల మదిని ఆ దృశ్యం కలిచివేసింది. కంట తడి పెట్టించింది. గ్రామానికి పెద్ద దిక్కుగా, అందరి తలలో నాలుకలా ఉండే బాబయ్య బలవన్మరణంతో ఆ ఊరంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ అలీ, కానిస్టేబుల్ హరి సందర్శించారు. కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ఇల్లందు ఆసుపత్రికి తరలించారు. ఓ బడుగు రైతును.. కన్నీటి సాగు.. ఇలా కాటికి పంపింది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం: వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ వ్యక్తి మూడు రోజుల తర్వాత పీక్యాతండా సమీపంలోని వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని కాకరవాయి గ్రామ రైతు కొత్తపల్లి చిన్న వెంకన్న(43) ఈ నెల 20న ఉదయం పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబీకులు అన్నిచోట్ల వెతికినప్పటికీ ఫలితం కనిపించలేదు. మంగళవారం ఉదయం సోలీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పీక్యాతండా వద్ద వ్యవసాయ బావిలో అతడు శవమై కనిపించాడు. మద్యం కోసం వెళ్లి బావిలో పడి మృతిచెందాడా? లేక ఎవరైనా హత్య చేసి బావిలో పడేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతడికి భార్య లక్ష్మమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వెంకన్న కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

కొత్తగూడెంక్రైం: చుంచుపల్లి మండలంలో మంగళవారం గుర్తు తెలియని వృద్ధుడు(80) మృతిచెందాడు. చుం చుపల్లి ఎస్సై వరుణ్‌ప్రసాద్ తెలిపిన వివరాలు.. ఈ వృద్ధుడు విద్యానగర్ కాలనీలో భిక్షాటన చేసి, మంగళవారం రోడ్డుపై నడుచుకుం టూ కొత్తగూడెం వైపు వెళుతున్నాడు. కళ్లు తిరగడంతో ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయాడు. స్థానికులిచ్చిన సమాచారంతో ఎస్సై వరుణ్‌ప్రసాద్ వెళ్లి చూశారు. 108 సిబ్బంది కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో ఆ వృద్ధుడు మృతిచెందాడు. మృతదేహాన్ని ఏరి యా ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్టు ఎస్సై తెలిపారు. వివరాలు తెలిసినవారు తమను సంప్రదించాలని కోరారు.

20 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఇల్లెందు:

ఇల్లెందు వరకు ఇసుక రవాణాకు అనుమతి తీసుకుని ఖమ్మం తరలిస్తున్న 20 ట్రాక్టర్లను ఇల్లెందు ఫారెస్ట్ రేంజర్ కె.వెంకన్న సోమవారం రాత్రి పట్టుకున్నారు. ఖమ్మం, ఇల్లెందు, కారేపల్లి, కామేపల్లికి చెందిన ఈ ట్రాక్టర్లను సీజ్ చేసి ఫారెస్ట్ డిపోకు తరలించారు.



అటవీశాఖ ఇల్లెందు డిపోలో ఇసుక ట్రాక్టర్లు

ఇల్లెందుకు అనుమతి....ఖమ్మం తరలింపు

ఇల్లెందు సబ్ డివిజన్‌లోని ఆళ్లపల్లి మండలం అనంతోగు క్వారీ నుంచి ఇలా ఇసుక అక్రమంగా తరలుతోంది. అనంతోగు క్వారీ నుంచి ఇల్లెందు వరకు తరలించేందుకు అనుమతి తీసుకుని ఖమ్మం, కారేపల్లి, కామేపల్లి తదితర ప్రాంతాలకు ఇసుక తీసుకెళుతున్నారన్న సమాచారంతో ఇల్లెందు రేంజర్ వెంకన్న, తన సిబ్బందితో శాంతి నగర్, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్, పోలంపల్లి ప్రాంతాల్లో మూడు బృందాలుగా నిఘా వేశారు. ఉసిరికాయలపల్లి, శాంతినగర్ వైపు వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను అర్ధరాత్రి వేళ పట్టుకున్నారు. డిపోకు తరలించారు.

ఎంత లాభమో..!

ట్రాక్టర్ లోడు ఇసుక ధర రూ.8000 నుంచి రూ.11,000 పలుకుతోంది. ఈ ట్రాక్టర్ల యజమానులు ఇల్లెందు పేరుతో రసీదులు పొంది, డబుల్ బెడ్ రూం ఇళ్లకు తీసుకెళుతున్నామన్న పేరుతో దర్జాగా వెళుతున్నారు. రవాణాదారులకు అన్ని ఖర్చులు పోను ఒక్కో ట్రాక్టర్ లోడుకు రూ.3000 నుంచి రూ.4000 వరకు మిగులుతోంది. ఇలా ప్రతి రోజూ వందల లోడ్ల ఇసుక తరలుతోంది. రోజుకు ఒక్కో ట్రాక్టర్ కనీసంగా రెండు ట్రిప్పుల ఇసుక తోలుతోంది. అంటే.. ఒక్క ట్రాక్టర్‌కు రూ.6000నుంచి రూ. 8000 రూపాయల లాభం. నెలకు రూ. 1,80,000నుంచి రూ.240,000. ఈ ఆదాయమంతా ఒక్క ట్రాక్టర్‌ది. ఈ లెక్కన, ఎన్ని ట్రాక్టర్లకు.. ఎంతెంత మొత్తంలో ముడుతుందో లెక్క లేసుకోండి. చూశారా! ఈ ఇసుక రవాణాదారులు ఎంత వెనకేస్తున్నారో కదా!!

పెట్రోల్ కల్తీ : కేసు నమోదు



పెట్రోల్ కల్తీ జరిగిందని బాటిళ్లను చూపుతున్న బాధితుడు కృష్ణ

టేకులపల్లి(ఇల్లెందు): కల్తీ పెట్రోల్ విక్రయించా రంటూ ఓ వినియోగదారుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడైన టేకులపల్లిలోని సింగ్యతండాకు చెందిన బి.కృష్ణ తెలిపిన వివరాలు.. ఈయన తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించుకునేందుకు రెండు పెట్రోల్ బంకులకు వెళ్లాడు. అక్కడ పెట్రోల్ లేకపోవడంతో రామాలయం సెంటర్ వద్ద రోడ్డు పక్కన విడిగా విక్రయిస్తున్న దుకాణానికి వెళ్లాడు. లీటర్ పెట్రోల్ వంద రూపాయలని దుకాణదారుడు చెప్పాడు. లీటర్ పెట్రోల్‌ను మూడు బాటిళ్లలో పోయించుకున్నాడు. ఆ పెట్రోలును పరిశీలిస్తే మూడు రకాలుగా కనిపించింది. కల్తీ జరిగినట్టుగా అనుమానించా డు. ఆ బాటిళ్లు తీసుకుని వెంటనే టేకులపల్లి ఎస్‌ఐ ఒడ్డేపల్లి మురళి వద్దకు వెళ్లాడు. విష యం చెప్పాడు. పెట్రోల్ కల్తీ జరిగి నట్టుగా ఫిర్యాదు చేశాడు. స్థానికంగాగల రెండు పెట్రోల్ బంకుల నుంచి పెట్రోలును, పరీక్ష పరికరాలను ఎస్‌ఐ తెప్పించి పరీక్షించారు. బంకులో కాకుండా బయట దుకాణంలో కొనుగోలు చేసిన పెట్రోల్ కల్తీ జరిగినట్టుగా గుర్తించారు. కృష్ణ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. మండలంలో ఎక్కడైనా, ఎవరైనా లూజ్‌గా పెట్రోల్ విక్రయించినా, కల్తీ చేసినా కఠిన చర్యలు ఉంటాయని ఎస్‌ఐ హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఖమ్మంక్రైం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీఐ ఆంజనేయులు, ఎస్‌ఐ కరుణాకర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం బైపాస్ రోడ్డులో పట్టుకున్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది జమాల్, రాకేష్, కోటి, మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

34.8°/22.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3, రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో మంగళవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,509	3,358
కందులు	4,411	3,200
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	5,700	2,500
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,100	4,750

–ఖమ్మం, వ్యవసాయం

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	146	172

పాడి-పంట

పెరటికోళ్ల పెంపకం.. లాభదాయకం



వేంసూరు: వ్యవసాయరంగానికి అనుబంధంగా ఉండే పాడి పరిశ్రమ తర్వాతి స్థానం పెరటి కోళ్ల పెంపకానిదే. పౌల్ట్రీలు రాక ముందు నాటు కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభ్యున్నతిని సాధించిన వారెందరో. ఇప్పటికీ కొందరు నాటుకోళ్ల పెంపకమే ప్రధాన వృత్తిగా లాభాలు గడిస్తున్నారు కూడా. గ్రామీణ ప్రాంతాల్లో పెరటి కోళ్ల పెంపకం లాభదాయకంగా ఉంటుందని వేంసూరు మండల పశువైద్యాధికారి పి.నాగేశ్వరరావు అంటున్నారు. పాటించాల్సిన మెళకువలను ఇలా వివరించారు.





నాటుకోళ్లు, (ఇన్‌సెట్) పశువైద్యాధికారి నాగేశ్వరరావు

ఇంటి పరిసరాల్లోనే..

ఉత్పత్తి సామర్థ్యం ఎక్కువగా ఉండే కోళ్లను ఇంటి పరిసరాల్లోనే పెంచుకోవచ్చు. దేశవాళీ కోళ్లకు ఉత్పత్తి సామర్థ్యం తక్కువ. తొలకరించిన అనంతరం కాలం కోళ్ల పెంపకానికి అనువైనది. గడ్డి, పురుగులు, వర్షానికి కొట్టుకుని వచ్చే విత్తనాలు ఈ సీజన్‌లో కోళ్లకు మంచి ఆహారం. పెద్దగా పెట్టుబడి లేని పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని రైతు మహిళలు, కూలీలు ఆర్థిక పరిపుష్టిని సాధించొచ్చు. నాటుకోళ్ల గుడ్లు, మాంసం చాలా రుచిగా ఉంటాయి. ఆరుబయట తిరుగుతూ పెరగడం వల్ల కోళ్ల మాంసంలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. వీటి మాంసం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. కనీస పెట్టుబడితో స్వల్ప కాలంలోనే లాభాలు పొందొచ్చు.

పెరటి కోళ్లలో రకాలు..

వనరాజా, గిరిరాజా, గ్రామప్రియ, గ్రామలక్ష్మి వంటి కొన్ని జాతులను ఎంచుకుంటే లాభాసాటిగా ఉంటుంది. ఇవి ఆకర్షణీయంగా ఉండటంతో పాటు ఎక్కువ రోగ నిరోధక శక్తి కలిగి ఉంటాయి. ప్రతికూల పరిస్థితులను సైతం తట్టుకోగలవు. ఐదారు వారాల కోడిపిల్లకు అన్ని రకాల టీకాలు వేయిస్తే ఎలాంటి రోగాలూ దరిచేరవు.

ఆరోగ్య సంరక్షణ..

కోడి పిల్లలకు 28 రోజుల వయసు వరకు దాణా అందించడం శ్రేయస్కరం. స్థానికంగా లభించే వ్యర్థాలతో తయారు చేసుకుంటే ఖర్చు తగ్గుద్ది. ముఖ్యంగా జొన్న రవ్వ పెట్టాలి. పిల్లలు పెరిగే కొద్దీ నీటి తొట్టెలు, మేత తొట్టెల సంఖ్య కూడా పెంచుకోవాలి. ఈ రకం కోళ్లకు న్యూకాస్టల్, ఫాల్‌ఫాక్స్ వంటి వ్యాధుల ముప్పు పొంచి ఉంటుంది. నివారణకు 8నుంచి 9 వారాల పిల్లలకు టీకాలు వేయించాలి. 42 రోజుల వయస్సులో 650 నుంచి 750 గ్రాముల వరకు బరువు పెరుగుతాయి. పెట్ట కోళ్లను గుడ్ల ఉత్పత్తి కోసం వేరు చేయాలి. 10 నుంచి 20 కోళ్ల గుంపులో ఒకటి నుంచి రెండు పుంజులు ఉండేలా చూసుకోవాలి. ఆరుబయట ఉండడం వలన పరాన్న జీవుల సమస్య వచ్చే అవకాశముంది.

మెళకువలు కీలకం..

10 నుంచి 20 కోళ్లను ఒక సమూహంగా ఆరుబయట స్వేచ్ఛగా పెంచుకోవచ్చు. సహజమైన మేత పెడితే సరిపోతుంది. ఆరువారాల వయస్సు వరకూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వెదురు కర్రలు, చెక్కల వంటి స్థానికంగా లభించే వ్యర్థాలతో వసతి ఏర్పాటు చేసుకోవచ్చు. 4 నుంచి 8 వారాల్లోపు పిల్లలకు చదరపు అడుగు, 8నుంచి12 వారాల్లోపు వాటికి రెండు చదరపు అడుగుల స్థలం కేటాయిస్తే సరిపోతుంది. కోళ్లు విసర్జించే వ్యర్థాల తేమను పీల్చుకోవడం కోసం, చలదనం కోసం రంపపు పొట్టును, ధాన్యం పొట్టును వాడుకోవాలి. 5 నుంచి10 సెంటీ మీటర్ల మందంగా పొట్టును పరిచి తరచూ సర్దుకోవాలి.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు





చుంచుపల్లి మండలం కమ్మసత్రం సమీపంలోని ఎన్కె నగర్ వీధుల్లో చెత్త చెదరం కుండీలలో అస్తవ్యస్తంగా ఉంది. వారాల తరబడి పంచాయతీ సిబ్బంది చెత్తను తీయడం లేదు. దీని వలన దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. దీని వలన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన కూడా పట్టించుకోవడం లేదు. దీంతో పాటుగా వీధి దీపాలు కూడా వెలగడం లేదు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

మట్టి గణపతులనే వాడండి

జాయింట్ కలెక్టర్ రాంకిషన్

పాల్వంచ: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ పిలుపు నిచ్చారు. ఈ నెల 24న గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కరపత్రాలను జాయింట్ కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్ (పీఓపి) వినాయకులు కాకుండా మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సౌండ్ సిస్టమ్ వాడాలని సూచించారు. డీజే సౌండ్స్ తగ్గించాలని, ఏకో ఫ్రెండ్లీ గణపతులు వాడి కాలుష్యం భారీ నుంచి పర్యావరణ పరిరక్షణ చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి ఆరెల్ల లక్ష్మణ్, సభ్యులు కిరణ్, టి.మోహన్‌బాబు, తేజావత్ వెంకట్, ఎం.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జేసీ రాంకిషన్



కళాజాతా నృత్య ప్రదర్శన

జూలూరుపాడులో కళాజాతా..

జూలూరుపాడు: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని కళాజాతా బృందం సభ్యులు మంగళవారం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)లతో చేసిన వినాయక విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయని, పశువులకు ప్రాణహాని ఉందని తెలుపుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటూ కళాజాతా బృందం సభ్యులు ఆటపాటలతో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

సీఐ ఎస్.సంపత్‌కుమార్

జూలూరుపాడు: ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని జూలూరుపాడు సీఐ సంపత్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలపై ప్రజాప్రతినిధులు, ఉత్సవ, ఆలయ కమిటీ నిర్వాహకులతో మంగళవారం నిర్వహించిన అవగాహన ఆయన మాట్లాడారు. మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీలు, ఆలయ కమిటీల వారు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకొని నిర్వహించాలన్నారు. విద్యుత్‌శాఖ అనుమతితోపాటు, మైకు ఏర్పాటు కోసం డీఎస్పీ కార్యాలయం నుంచి తప్పని సరిగా అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, ఏఎస్సై రామారావు, ఎంపీపీ మూడు చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యులు సాయిల నాగేశ్వరరావు, రోకటి సురేష్, సర్పంచ్ భూక్యా జ్యోతి, నాయకులు చావా వెంకటరామారావు, నల్లపాటి రామారావు, బానోతు చందర్, దుద్దుకూరి నాగేశ్వరరావు, ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంపత్ కుమార్

బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

చుంచుపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రముఖ వైద్యులు విజయ కుమార్ కుటుంబ సభ్యులను మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య పరామర్శించారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య, అన్నవరపు సత్యనారాయణ, అన్నవరపు కనకయ్య, ఎండి.జలాల్,తాటిపర్తి అనిల్ తదితరులున్నారు.

నేడు పాల్వంచలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ: నేడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగల కొంద ఉన్న చెట్ల కొమ్మలను నరికే వేస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిళ్లనున్నదని ట్రాన్స్‌కో ఏడీఈ టి.కిరణ్ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు కాలనీల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొత్తగూడెంలో..

కొత్తగూడెంటౌన్: నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల కారణంగా మూడురోజుల పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ రహిముల్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 24, 26 తేదీల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హౌజింగ్ బోర్డు, చుంచుపల్లి తండా, విద్యానగర్ కాలనీ, ఎన్కే నగర్, రామవరం, రుద్రంపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

న్యూస్‌బాక్స్

బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

సుజాతనగర్: మండలంలోని వేపలగడ్డలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వేపలగడ్డకు చెందిన జయ అనే మహిళ కొత్తగూడెం వెళ్లి గ్రామానికి ఆటోలో వచ్చింది. ఆటో దిగిన జయ రోడ్డు దాటుతున్న క్రమంలో సుజాతనగర్ వైపు నుంచి కొత్తగూడెం వెళుతున్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్‌కు తరలించారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

సుజాతనగర్: ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చునని ఉద్యానవన శాఖ క్లస్టర్ లెవెల్ అధికారి శాంతిప్రియ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో ఆయిల్ పామ్ తోటల సాగుపై అవగాహన సమావేశాన్ని మంగళవారం సర్పంచ్ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిందుసేద్యం, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు.

'కస్తూర్బా' వర్కర్లకు వేతనాలు ఇవ్వాలి

పాల్వంచ: కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి గూడెపూరి రాజు అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మెరుగు ముత్తయ్య, సిబ్బంది రేణుక, ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.

మత సామరస్యానికి భంగం వాటిల్లరాదు

పాల్వంచ: వచ్చే నెల 3వ తేదీన బక్రీద్ పండుగతో పాటు, వినాయక నిమజ్జనానికి తరలింపు కార్యాక్రమాలు ఒకే రోజు వచ్చాయని కాబట్టి హిందువులు, ముస్లింలు ఒకరికొకరు సహకరించుకోవాలని, మత సామరస్యానికి ఎక్కడ భంగం వాటిల్లకుండా నడుచుకోవాలనిపాల్వంచ డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందు, ముస్లిం, క్రైస్తవ పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కరుణాకర్ రావు పాల్గొన్నారు.

'ప్రభుత్వం అన్ని వర్గాలకు చేయూతనిస్తుంది'

– ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



మాట్లాడుతున్న పిడమర్తి రవి

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అన్నీ వర్గాలు, మతాల వారికి చేయూతను అందిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో రాష్ట్ర క్రిస్టియన్ కౌన్సిల్ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రిస్టియన్ సోదరులంతా ఐక్యం ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఇటువంటి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాట్లాడుతూ క్రిస్టియన్ల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని, క్రిస్టియన్ సోదరుల వెంట ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఫండర్, అధ్యక్షుడు డేవిడ్ సుదర్శనం, పాల్ మల్యాడి, జిల్లా కన్వీనర్ ఇరుమల్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గుండెపుడి సర్పంచ్ మృతి



శ్రీనివాసరావు(ఫైల్)

జూలూరుపాడు: మండలంలోని గుండెపుడి పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పొనుగుపాటి శ్రీనివాసరావు (45) మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనివాసరావు మంగళవారం ఉదయం అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. హై బీపీ కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టడంతో రక్త సరఫరా నిలిచిపోయింది. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. తొలుత సర్పంచ్‌గా పని చేసిన చింతా జగన్నాథంపై అనర్హత వేటు పడటంతో ఆ స్థానంలో ఉప సర్పంచ్‌గా పని చేస్తున్న శ్రీనివాసరావుకు సర్పంచ్ పదవి దక్కింది.

రామయ్యకు వైభవంగా కల్యాణోత్సవం


స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మంగళవారం నిత్య కల్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళ తాళాలతో గర్భగుడి నుంచి ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపానికి తీసుకొచ్చారు. స్వామి వారి కి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారి కి కంకణధారణ, యోత్రధారణగావించారు. కల్యాణోత్సవానికి హాజరైన భక్తులగోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామి ప్రసాదాలను అందించారు. మంగళవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.

టేకు కలప పట్టివేత

చర్ల: చర్ల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కొయ్యూరు సమీపంలోగల ప్లాంటేషన్‌లో పది టేకు దుంగలను అటవీశాఖాధికారులు పట్టుకున్నారు. చర్ల ఫారెస్ట్ రేంజర్ బన్సీలాల్ తెలిపిన వివరాలు... చర్ల ఫారెస్ట్ సెక్షన్‌లోని కొయ్యూరు సమీపంలోగల టేకు ప్లాంటేషన్‌లో ఏపుగా ఎదిగిన రెండు టేకు చెట్లను ఆదివారం అర్ధరాత్రి స్మగ్లర్లు నరికారు. వాటిని సమీపంలోని వాగులో దాచా రు. ఈ సమాచారమందుకున్న అటవీ సిబ్బంది సోమవారం రాత్రి అక్కడకు వెళ్లారు. ఆ వాగులో దాచిన చెట్లను దుంగలుగా మార్చేందుకు స్మగ్లర్లు రావచ్చునన్న అనుమానంతో అక్కడకు సమీపంలో సిబ్బంది మాటు వేశారు. వారు ఊహించినట్టుగానే ఆ రోజు అర్ధరాత్రి స్మగ్లరు వచ్చారు. ఆ టేకు చెట్లను దుంగలుగా మారుస్తున్నారు. వారిని పట్టుకునేందుకు సిబ్బంది బయల్దేరారు. వీరిని ఆ స్మగ్లర్లు గమనించి పారిపోయారు. టేకు దిమ్మెలను అటవీ కార్యాలయానికి తరలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి


ప్రమాద స్థలంలో నాగరాజు మృతదేహం

మంగళవారం మూడుచోట్ల జరిగిన ప్రమాదాల్లో వృద్ధుడు, ఇద్దరు యువకులు మృతిచెందారు.

ఖమ్మంక్రైం: ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతిచెందాడు. ట్రాఫిక్ ఏఎస్‌ఐ షేక్ మదార్ తెలిపిన వివరాలు.. ఖమ్మం అర్బన్ మండలం టేకులపల్లికి చెందిన పెండ్రం ముత్తయ్య(65) కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. పని కోసం రోజులాగే మంగళవారం నడుచుకుంటూ వెళుతున్నాడు. కోర్టు భవన సముదాయం చివరికి వెళ్లి, రోడ్డు దాటుతున్నాడు. అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. అతడి కుమారుడు గోపి ఫిర్యాదుతో ట్రాఫిక్ ఎస్‌ఐ ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని యువకుడు..

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం అందనాలపాడు గ్రామస్తుడు సంద్రపట్ల శ్రీశ్రీ(20), తన తండ్రి బాబుతో కలిసి సోమవారం మధ్యాహ్నం కొక్కిరేణిలో బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వెళ్లేందుకు కొక్కిరేణి స్టేజీ వద్ద బస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతలో శ్రీశ్రీని లారీ ఢీకొంది. బలమైన గాయాలతో ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం మృతిచెందాడు. తండ్రి బాబు ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తలకు తీవ్ర గాయాలతో యువకుడు..

అశ్వాపురం(పినపాక): మండలంలోని గొల్లగూడెంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగపేట మండలం మెట్టుగూడెం గ్రామస్తుడు లోకు నాగరాజు(31), మణుగూరులో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. అతడు మంగళవారం ద్విచక్ర వాహనంపై భద్రాచలం నుంచి మణుగూరు వెళ్తున్నాడు. మార్గమధ్యలో గొల్లగూడెం గ్రామం వద్ద వర్షం మొదలైంది. అతడి బైక్ అదుపు తప్పడంతో రోడ్డుపై నాగరాజు పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి ఎస్‌ఐ సంతోష్ తరలించారు. గొల్లగూడెం సర్పంచ్ పొడియం అనిల్‌కుమార్ ఫిర్యాదుతో ఎస్‌ఐ సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


తల్లాడలో పట్టుబడ్డ రేషన్ బియ్యం లారీ

తల్లాడ: లారీలో తరలిస్తున్న వంద క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తల్లాడ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం నుంచి కాకినాడకు పోర్ట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం తరలిస్తున్నార్నన సమాచారంతో ఎస్‌ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది రింగ్ రోడ్ సెంటర్ వద్ద మాటు వేశారు. అటుగా వచ్చిన లారీని అడ్డగించారు. అందులోని 200 బస్తాల్లో రేషన్ బియ్యం ఉంది. డ్రైవర్ సిరిగిరి శివప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి, సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైరాలో ఆరు క్వింటాళ్లు...

వైరా: స్థానిక హనుమాన్ బజార్‌లోని సోమరాజు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మధిర సివిల్ సప్లై డీటీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం స్వాధీనపర్చుకున్నారు. 6ఎ కేసు నమోదు చేశారు. సోమరాజును అదుపులోకి తీసుకున్నారు. డీటీ వెంట ఆర్‌ఐ లింగమూర్తి, కానిస్టేబుల్ సరేష్ ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ - మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి పౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597393]

SPOKEN ENGLISH

■ **Teaching English through Theatre** art techniques @ Medha language theatre, Near NTR Statue, Bypass Road, Cell: 96182 98908, 08742 - 298989. [M-851938]

Real Estate

INDEPENDENT HOUSE

■ ఖమ్మం నుండి మారెమ్మ గుడివైపు శ్రీఆదిత్య టౌన్ షిప్ నందు 155 నార్త్ ఫేసింగ్, 165 (వెస్ట్ ఫేసింగ్) ఇల్లు అమ్మకానికి కలవు. 95% బ్యాంక్‌లోన్. 7731054616. [M-855939]

PLOT FOR SALE

■ గోల్డెన్ ఆఫర్: 18వేల రూపాయలకు 100 చ॥గ॥ ప్లాటు పొందే అవకాశం. 5లక్షల 10వేల రూపాయలకు ఇండిపెండెంట్ హౌజెస్ (షరతులు వర్తిస్తాయి). ఎండి.అజారుద్దీన్, మాజ్ కన్‌స్ట్రక్షన్స్, ఇండో ఇంగ్లీష్ హైస్కూల్, ఖిల్లాగేట్ దగ్గర, ఖమ్మం. 9440160486. [M-855946]

HOUSE FOR SALE

■ **Shamirpet 2 BHK House for Sale** Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 9505666778, 9010453456. [H-693348]

LEASE / RENT

■ పెట్రోల్ బంక్‌లకై మెయిన్‌రోడ్ స్థలం / లీజు / అమ్మకానికి కలదు. కావాల్సిన వారు సంప్రదించండి: మరియు మేనేజర్లు కావలెను. ఖమ్మం. 9885141117. [M-855947]

Services

BEAUTYPARLOR FOR SALE

■ ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న బ్యూటీపార్లర్ మరియు ఫర్నీచర్‌తో అమ్మబడును. 9959984122, 8008577673. [M-855942]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

BUSINESS OFFER

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-617313]

■ రూ.3500/-తో ప్రొడక్ట్స్ తీసుకొని బిజినెస్ చేస్తూ 8500/- పైన సంపాదించుకునే అవకాశం. ప్రతివారం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9959974159, 9966338626 [W-596605]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడిదారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

Wanted

■ ఖమ్మంలోని ఇన్సూరెన్స్ ఆఫీస్‌నందు ఫైనాన్షియల్ అడ్వైజర్స్, టీమ్‌లీడర్స్, టెలి సూ॥వైజర్స్, సేల్స్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్‌లు అర్జంట్‌గా కావలెను. ఖమ్మం. 9494988316. [M-855889]

■ ఖమ్మంలోని 2-4 వీలర్స్ షోరూమ్‌లలో పని చేయుటకు కలెక్షన్, మార్కెటింగ్, కం॥ ఆపరేటర్స్, కో-ఆర్డినేటర్స్, సర్వీస్ అడ్వైజర్స్, అకౌంటెంట్, రిసెప్షనిస్ట్, పాన్‌కార్డులు ఇప్పించబడును. 9866140489. [M-855887]

■ ఖమ్మంలోని ఆఫీస్‌నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూపర్‌వైజర్స్, ఇంచార్జి, అకౌంటెంట్స్, క్యాషియర్స్, సె॥ గార్డ్స్ అర్జంట్‌గా కావలెను. ఖమ్మం. 9493067376. [M-855888]

■ **Job Opportunity in MNC Company** Khammam. Males, Age : 18-28, Attractive Earning, Qly : 10th, Inter, Any Degree, Free Accomm. ✆ 96526 05828 [B-521]

■ **7th, 10th, ఇంటర్, ITI,** డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 97057 11788. [R-840342]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు కొత్తగూడెం, భద్రాచలం లలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూ టివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచిజీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-578]

WANTED TEACHERS

■ **Wanted Teachers:** 1st to 5th Science E.M., Female & LKG (Mother teacher). New victory talent school, Guttala Bazar, Kmm. 9553997127. [M-855886]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

ఎమ్మెల్యే సున్నం రాజయ్య

చుంచుపల్లి: జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రణాళికలు రూపొందించాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త జిల్లాలతోనే సుపరిపాలన అందించ వచ్చునని రాష్ట్ర ప్రభుత్వం హడాహుడిగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందని, జిల్లాలు ఏర్పాటు చేసి ఏడాది కావొస్తున్నా నేటికీ వాటి సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో అక్కడ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. కొత్త జిల్లాగా ఏర్పడిన కొత్తగూడెం జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని, ఈ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కావాల్సిన సంపద మెండుగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని నియోజక వర్గాల ప్రజలకు ఇల్లందు క్రాస్ రోడ్ ప్రాంతం అందుబాటులో ఉంటుంది కాబట్టి ఆ ప్రాంతం లోనే అన్ని కార్యాలయాల సముదాయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా వనరులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికై నా ప్రభుత్వం,అధికారులు సమగ్ర ప్రణాళికలను రూపొందించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో అనేక ఉధ్యమాలను చేపట్టి పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సున్నం రాజయ్య

పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

చుంచుపల్లి: వారం రోజులుగా తమ న్యాయపరమైన కోర్కెలను తీర్చాలని సమ్మెకు దిగిన ఆలిండియా గ్రామీణ డాక్ సేవకుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెంలోని పోస్టాఫీసు వద్ద పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను పాల్గొని మద్దతు తెలిపారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య,అన్నవరపు కనకయ్య,అన్నవరపు సత్యనారాయణ, ఎండీ జలాల్, తాటిపర్తి అనిల్, షేక్ మౌలాలీ, వెంకటేశ్వరరావు, సుబ్రమణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు అంతరాయం

• స్టెరైల్ వాటర్ కొరత

జూలూరుపాడు: పిల్లలకు వచ్చే మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం మంగళవారం జూలూరుపాడులో నిలిచిపోయింది. ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు ఉపయోగించే స్టెరైల్ వాటర్ (డైల్యూంట్) కొరత కారణంగా వ్యాక్సినేషన్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం సరఫరా చేసే ఎంఆర్ వ్యాక్సిన్ వైల్‌లో స్టెరైల్ వాటర్(డైల్యూంట్)ను కలిపి పిల్లలకు వ్యాక్సిన్‌ను వేస్తారు. జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కి సరిపడా స్టెరైల్ వాటర్‌ను వైద్య ఆరోగ్యశాఖ సరఫరా చేయలేదు. ఈ క్రమంలో స్థానిక పీహెచ్‌సీని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.దయానందస్వామి ఆకస్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో పీహెచ్‌సీలో టీకాకు ఉపయోగించే స్టెరైల్ వాటర్ కొరత కారణంగా డిస్టిల్ వాటర్ కలిపి వ్యాక్సిన్ వేస్తుండటాన్ని గుర్తించిన డీఎంహెచ్‌ఓ ఫార్మసిస్టు శంకర్‌రావును సస్పెండ్ చేసిన విషయం విదితమే. మంగళవారం మధ్యాహ్నం వరకు స్టెరైల్ వాటర్ స్టాక్ స్థానిక పీహెచ్‌సీకి రాకపోవడంతో వ్యాక్సినేషన్ కార్యక్రమం మండలంలో నిలిచిపోయింది. వ్యాక్సినేషన్ కార్యక్రమం లేకపోవడంతో వైద్య సిబ్బంది పీహెచ్‌సీకే పరమితమయ్యారు. వైద్య ఆరోగశాఖ నెల రోజులుగా ఎంఆర్ వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికలు తయారు చేసామని గొప్పలు చెప్పుతున్నప్పటికీ వ్యాక్సినేషన్ సంబంధించిన వైల్స్‌తోపాటు, స్టెరైల్ వాటర్‌ను సరిపడ స్టాక్‌ను సరఫరా చేయడంలో విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


పీహెచ్‌సీకే పరిమితమైన వ్యాక్సిన్ కంటైనర్లు

గిరిజన వసతి గృహ నిర్మాణానికి నిధులు మంజూరు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంంలో గిరిజన బాలుర సంక్షేమ వసతిగృహం నూతన భవన నిర్మాణానికి రూ. 1.25 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఐటీడీఏ డీడీ సీహెచ్ రామ్మూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం వసతిగృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న భవన సమూదాయాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చిన క్రమంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పాఠశాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డీడీ వెంట వసతి గృహం సంక్షేమాధికారి రాంబాబు పాల్గొన్నారు.

జిల్లాలో ఎంఆర్ వ్యాక్సిన్ 55 శాతం పూర్తి

– జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి దయానందస్వామి

కొత్తగూడెంఅర్బన్: మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం జిల్లాలో 55 శాతం పూర్తయిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి దయానందస్వామి అన్నారు. జిల్లాలో 2, 66,055 మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉండగా మంగళవారం వరకు 1, 46, 269 మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు వివరించారు. ఇందులో 9 నెలల నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు 28, 461 మందికి, 5 నుంచి 10 సంవత్సరాల పిల్లలకు 51,702, 10 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు 66, 106 మంది ఇచ్చినట్లు వివరించారు. దీంతో పాటుగా పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చిన అనంతరం 30 నిమిషాల పాటు గమనించాలని, ఏదైన అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే తగు విధంగా స్పందించాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చారించారు.

విద్యావ్యాప్తికి నవభారత్ సేవలు అభినందనీయం

డీఈఓ హయగ్రీవాచార్య

పాల్వంచ: విద్యావ్యాప్తికి నవభారత్ వెంచర్స్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని డీఈఓ హయగ్రీవాచార్య అన్నారు. స్థానిక నవభారత్ సంస్థాగత సంఘ సేవా కార్యక్రమాల్లో భాగంగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. ట్యూషన్లు వినియోగించుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన 150 మంది విద్యార్థులకు మంగళవారం ఒకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈఓ చేతుల మీదుగా ప్రొత్సాహక బహుమతులు అందించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ నవభారత్ సంస్థ పాఠశాలల్లో మరుగుదొడ్లు, డ్యూయల్ డెస్కులు, ట్యూషన్లు తదితర వసతులు కల్పించడటం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస మూర్తి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అలీ, మేనేజర్ జీఎస్.రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలి

వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రేవతి

భద్రాచలం: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దామెర్ల రేవతి అన్నారు. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో పాల్గొన్న దామెర్ల రేవతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలంను సుందరంగా తీర్చిద్దేందుకని గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి నాయకులు బొలిశెట్టి రంగారావు, గోళ్ల భూపతిరావు, గాదె మాధవరెడ్డి, గౌతమీ స్పైస్ రెడ్డి, నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న దామెర్ల రేవతి

గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించాలి

కొత్తగూడెంక్రైం: నిబంధనలకు లోబడి వినాయక నవరాత్రులు జరుపుకోవాలని కొత్తగూడెం త్రీటౌన్ సీఐ షుకూర్ అన్నారు. మంగళవారం స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో, మండప నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉత్సవ కమిటీలదేనని అన్నారు. మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంటే వారికి ఐడీ నంబర్లు కేటాయిస్తామని, మైక్, ఎలక్ట్రిసిటీ అనుమతులు తీసుకోవాలన్నారు. ఢణేష్ నిమజ్జనం తేదీ, స్థలం, రూట్‌ను ముందుగానే తెలియజేయాలని, నిమజ్జనం రోజు మధ్యాహ్నం 12 గంటల లోపే విగ్రహాలు ఊరేగింపు ఆరంభించాలన్నారు. నిమజ్జనం ఊరేగింపులో బాణాసంచా కాల్చకూడదని, రాత్రి 10 గంటలలోగా ఊరేగింపు ముగించుకోవాలని, డీజే సౌండ్ సిస్టమ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంపల్లి అంజయ్య, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ షుకూర్

సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమించాలి


కూనంనేని సాంబశివరావు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సమస్యలు పరిష్కరించేంత వరకు బ్యాంకు, పోస్టల్ ఉద్యోగులు ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. మంగళవారం సమస్యల పరిష్కారం కోరుతూ పోస్టల్, బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నప్పటికీ పనిభద్రత కరువైందని, ఎలాంటి అలవెన్సులు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు.పోస్టల్, బ్యాంకు ఉద్యోగుల ఉద్యమానికి సీపీఐ బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, కంచర్ల జమలయ్య, వై.శ్రీనివాస రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, మారపాక రమేష్, పిట్టల రాంచందర్ పాల్గొన్నారు.

కొత్తగూడెం న్యాయమూర్తికి పితృవియోగం

– బార్ అసోసియేషన్ నివాళి

కొత్తగూడెంలీగల్: కొత్తగూడెం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సాయి భూపతికి మంగళవారం పితృవియోగం కావడంతో కోర్టులో విషాదఛాయలు నెలకొన్నాయి. న్యాయమూర్తి తండ్రి చనగంధం సుదర్శన్‌రావు (86) వయోభారం, అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని స్వగృహంలో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన జన్మస్థలం ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా పెద్దాపురం. కాగా ఆయనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొత్తగూడెం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సాయిభూపతి చిన్నకుమారుడు కాగా, పెద్దకుమారుడు హరేకృష్ణ భూపతి మహబూబ్‌నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుదర్శన్‌రావు కూడా దేవాదాయ శాఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తన జీవితకాలంలో ఎన్నో సేవలు నిర్వహించినట్లుగా తెలిసింది. ఈ మేరకు మంగళవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుదర్శన్‌రావు మృతిపట్ల సంతాప సభ నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కమలేశ్వర్‌రావు, రాజు, సునీతారాణి, రాధిక, శిరీష, బార్ అధ్యక్షుడు అనుబోలు రాంప్రసాద్, గోపికృష్ణ, నర్సింంహారావు, రమేష్, పుల్లయ్య, పార్వతి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్ధసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజక వర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాం సాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-



గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెతో పోస్టల్ సేవలు నిలిచిపోయాయి. అరకొర వేతనం.. రోజుకు పదిగంటల పని.. అమలుకు నోచుకోని సెంట్రల్ పెన్షన్స్ స్కీం... తదతర సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ డాక్‌సేవక్(జీడీఎస్) ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆరో రోజుకు చేరింది. దీంతో ఉత్తరాల బట్వాడా, పార్శిళ్ల పంపిణీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పోస్టల్ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవటంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది.

బట్వాడకు బ్రేక్

నిరవధిక సమ్మెలో జీడీఎస్ ఉద్యోగులు ● నిలిచిన పోస్టల్ సేవలు

సత్తుపల్లిలో తపాలా కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

ఇవీ డిమాండ్లు

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.
- జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలి.
- ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించటం ఆపాలి.
- 2004 జనవరి 1 ముందు నియమించిన జీడీఎస్‌లకు పెన్షన్ ఇవ్వాలి.
- 2004 జనవరి 1 తర్వాత నియమించిన జీడీఎస్‌లకు ఎన్‌పీఎస్ ద్వారా పెన్షన్ చెల్లించాలి.
- మూడు సార్లు ట్రాన్స్‌ఫర్ సదుపాయం కల్పించాలి.
- గ్రాట్యూటీ ఎక్స్‌గ్రేషియా పెంచాలి.



వెలవెలబోతున్న సత్తుపల్లి పోస్టాఫీస్

సత్తుపల్లిటౌన్: జిల్లాలో బ్రాంచ్ పోస్టాఫీసులు 535 ఉన్నాయి. వీటిల్లో 820 మంది జీడీఎస్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరంతా ఆరో రోజులుగా ఆందోళనలు చేపడుతున్నారు. దీంతో గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెతో సాధారణ ఉత్తర, ప్రత్యుత్తరాలు, రిజిస్టర్ పోస్టులు, ఆసరా పెన్షన్లు, జాతీయ ఉపాధి హామీ పథకం కూలీ చెల్లింపులు, సేవింగ్స్ బ్యాంక్, చిన్న మొత్తాల పొదుపు లావాదేవీలకు ఆటంకం ఏర్పడుతోంది. స్పీడ్ పోస్టులు, సుకన్య సమృద్ధి యోజన, రికరింగ్‌డిపాజిట్లు, పాస్‌పోర్టు సేవలు వంటి డెలివరీకి సంబంధించిన బట్వాడ నిలిచిపోయింది. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చెల్లింపులు ఆగిపోయాయి. ఏటీఎం, పాన్‌కార్డు, ఆన్‌లైన్ బుకింగ్, పాస్‌పోర్టులు వంటి సేవలకు కూడా అంతరాయం కలుగుతోంది.

16 నుంచి సమ్మెబాట..

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్(ఏఐజీడీఎస్‌యూ) జూలై 10న పోస్టల్ సెక్రటరీ నందాకు నిరవధిక సమ్మెనోటీసు ఇచ్చింది. సమస్యలను ఆయన ద్వారా కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచింది. అయినా కేంద్రం స్పందించక పోవటంతో ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెబాట పట్టారు. పోస్టల్ శాఖ అధికారులు, ఉద్యోగుల కంటే ఎక్కువగా పని చేస్తున్నా.. అన్నింటిలో చిన్న చూపు చూస్తున్నారని జీడీఎస్‌లు వాపోతున్నారు. అనారోగ్యంతో విధులకు హాజరు కాకపోతే వేతనంలో కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో చేరే సమయంలో మూడు నుంచి నాలుగు గంటలు అని చెప్పిన అధికారులు ఆ తరువాత పది గంటల పాటు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని జీడీఎస్‌లు లబోదిబోమంటున్నారు. తపాలాశాఖలో మోయలేని పనిభారంతో సతమతమౌతున్నామని వాపోతున్నారు.

బట్వాడ ఆగిపోయింది



ఆరు రోజులుగా ఉత్తర, ప్రత్యుత్తరాల బట్వాడ ఆగిపోయింది. సమ్మెతో రోజుకు నగదు చెల్లింపులపై ప్రభావం చూపుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఉన్నతాధికారుల నుంచి ఇంకా ఆదేశాలు రాలేదు.

–ఎం.వీరవెంకయ్య,
సబ్ పోస్టుమాస్టర్, సత్తుపల్లి

సమాన వేతనం ఇవ్వాలి



జీడీఎస్ ఉద్యోగులకు పనికి తగిన సమాన వేతనం ఇవ్వాలి. రోజు పది గంటలు పని చేస్తున్నా పోస్టల్ శాఖ జాలి చూపటం లేదు. జీడీఎస్ ఉద్యోగుల వల్లే తపాలా శాఖ లాభాలలో ఉంది. ఏఐజీడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.

–బండి జయరాజు,
జీడీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి

ప్రభుత్వ వైద్యం.. పొందండిలా..

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు

రోజురోజుకు పెరుగుతున్న రోగుల నమోదు



ఓపీ నమోదు చేయించుకుంటున్న దృశ్యం



ఇల్లెందు:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందే వైద్య సేవలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రచారం నిర్వహిస్తోంది. వాల్‌పోస్టర్లు ముద్రించి అన్ని ఆస్పత్రుల్లో గోడల మీద ప్రదర్శనకు ఉంచుతున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో గర్భిణులకు వైద్య సేవలు మెరుగుపడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యం పొందే రోగుల సంఖ్య పెరుగుతోంది. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి గతంలో రోజుకు 100–150 మందికి మించి రోగులు వచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు 300 నుంచి 400 మంది వరకు వస్తున్నారు.

జననీ శిశు సురక్షా కార్యక్రమం

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకుంటే అన్ని సౌకర్యాలు ఉచితంగా అందిస్తారు. ఉచిత మందులు, తల్లి,బిడ్డకు ఉపయోగపడే వస్తువులు ఇస్తారు. సాధారణ ప్రసవం అయితే మూడు రోజుల వరకు, అదే ఆపరేషన్ అయితే ఏడు రోజుల వరకు ఉచితంగా ఆహారం అందిస్తారు. వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారు. అవసరం అయితే ఉచితంగా రక్తం ఇస్తారు. ఆస్పత్రి నుంచి ఇంటికి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తారు.



చికిత్స వివరాలు తెలిపే వాల్ పోస్టర్

కేసీఆర్ కిట్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణిగా నమోదై వైద్య పరీక్షలు చేయించుకుని ప్రసవం పొందిన తల్లికి నాలుగు విడతలుగా రూ.12 వేలు అందిస్తారు. బాలిక జన్మిస్తే మరో వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తారు. నాలుగు విడతలుగా అందజేస్తారు.

ఆరోగ్యం, పోషకాహార దినం

అంగన్‌వాడీలో ప్రతీ నెల రెండు సార్లు ఆరోగ్యం, పోషకాహార దినం(వీహెచ్‌ఎన్‌డీదినం) నిర్వహిస్తారు. ఇక్కడికి వచ్చే వైద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన కల్పిస్తారు. గర్భిణుల నమోదు, వైద్య పర్యవేక్షణ, కాన్పుకు ముందు అవసరమయ్యే ఏర్పాట్లు, కాన్పుపై అవగాహన కల్పిస్తారు.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

ప్రతీ నెల 9వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్/ గైనకాలజిస్ట్‌చే 2వ నెల, 3వ నెలలో ఉన్న గర్భిణులకు అన్ని వైద్య పరీక్షలు చేస్తారు. అవసరమైన చికిత్స అందిస్తారు, రక్త పరీక్ష, వీడీఆర్‌ఎల్ పరీక్ష, బ్లడ్ షుగర్, హెచ్‌ఐవీ, బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, మలేరియా పరీక్షలు నిర్వహిస్తారు.

తల్లీబిడ్డలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గర్భిణులకు రక్త హీనతతో బాధ పడుతుంటారు. 5వ నెలలో రక్త పరీక్ష చేయించుకోవాలి. ఆహారంలో ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలి. గర్భవతిగా 14 వారాలు పూర్తయిన తర్వాత 100 రోజుల పాటు రోజుకు ఒక ఐరన్‌మాత్ర వేసుకోవాలి. బాలింతగా ఉన్న సమయంలో 100 రోజుల పాటు రోజుకు ఒక ఐరన్ మాత్ర వేసుకోవాలి. టీటీ ఇంజక్షన్లు వేయించుకోవాలి. బీపీ, బరువు, రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలి. గర్భిణులు తీవ్రమైన జ్వరం, తలనొప్పి వచ్చినా తల తిరగటం, ఫిట్స్ రావటం, చేతులు, కాళ్ల వాపులు, రక్త స్రావం జరిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మాతా శిశు సంరక్షణ కార్డు పొందాలి.



ఏకదంత నమోస్తుతే..!

- పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు
- మట్టివినాయకుల తయారీపై సింగరేణి శ్రద్ధ
- కోల్‌కతా కళాకారులతో అందంగా ముస్తాబు
- ఈ నెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పెద్ద పెద్ద విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేస్తారు. అందంగా ఉండే ప్రతిమలవైపే భక్తులు మొగ్గుచూపుతారు. వాటి తయారీకి ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణానికి ఎంతో కీడు జరుగుతోంది. ఆ ముప్పు వాటిల్లకుండా సింగరేణి యాజమాన్యం తనవంతు కృషి చేస్తోంది. కోల్‌కతా నుంచి కళాకారులను రప్పించి పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-2 ఏరియాలో మట్టి విగ్రహాలను తయారు చేయిస్తోంది. కార్మిక వాడల్లో పంపిణీ చేస్తోంది.

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఏడేళ్ల క్రితం సింగరేణి యాజమాన్యం సొంతంగా లారీలను ఉపయోగించి మట్టివినాయకులను కోల్‌కతా నుంచి ప్రాంతానికి తెప్పించింది. వినాయక ఉత్సవ కమిటీలకు నామమాత్రపు ధరలకు అందజేసింది. కొంతభారంగా ఉండడంతో అక్కడి నుంచి కళాకారులను రప్పించి ఇక్కడే మట్టి విగ్రహాలలను తయారు చేయిస్తోంది. కార్మికులకు పంపిణీ చేస్తోంది. కొద్దిగా పెద్ద విగ్రహాలయితే నామమాత్రపు ధరలకు విక్రయిస్తోంది. ఏడేళ్ల క్రితం 40 విగ్రహాలు తయారు చేయించింది. ఏటేటా విగ్రహాల సంఖ్య పెంచుతోంది. ఈ సంవత్సరం 100 మట్టి విగ్రహాలను తయారు చేశారు. సింగరేణి ప్రాంతంలో భక్తులు కూడా మట్టి విగ్రహాలవైపే మొగ్గుచూపుతున్నారు.

ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు..

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నారు. ఈసారి యైటింక్లయిన్ కాలనీతో పాటు పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, ఎన్టీపీసీ ప్రాంతాల నుంచి భక్తులు మట్టి వినాయకుల కోసం ముందే ఆర్డర్ ఇచ్చారు. ఇలా అన్ని ప్రాంతాలకు అవసరమైనంత మేరకు మట్టి వినాయకులను అందంగా రూపొందిస్తున్నారు.

మట్టి విగ్రహాల తయారీలో..

మట్టి విగ్రహాల తయారీలో పర్యావరణానికి ఎలాంటి హాని కలగని వస్తువులను వాడుతున్నారు. విగ్రహాలు తయారు చేసేందుకు గోదావరి మట్టి, కోల్‌కత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మట్టి, వెదురు బొంగులు, వరిగడ్డి, సుతిలి, మొలలు, వాటర్ పెయింటింగ్ వాడుతున్నారు. వినాయకులకు అలంకరించే దుస్తులను సైతం కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. ఈవిగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ ఉండబోదని నిపుణులు పేర్కొంటున్నారు. పూర్తిగా తయారైన తర్వాత వాటర్ విగ్రహాలకు వాటర్ పెయింట్స్ వేస్తారని, చూసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల్లాగే కనిపిస్తాయని, వాటర్ పెయింట్స్‌తో పర్యావరణానికి కూడా హానీ ఉండదని చెబుతున్నారు.

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తేనే విద్యుత్

సింగరేణి కార్మికవాడలు, అధికారుల నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు సింగరేణి విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంది. ఈ క్రమంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటేనే అనుమతి ఇస్తామని సంస్థ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. లేకుంటే విద్యుత్ కనెక్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేసింది.

వంద విగ్రహాలు తయారు చేశాం.



భక్తుల అభిరుచులకు అనుగుణంగా విగ్రహాలను తీర్చిదిద్దుతున్నాం. ఈసారి బాహుబలి, హన్మంతునిపై వినాయకుడు విహరించే విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేశాం. యైంటిక్లయిన్ కాలనీతోపాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ సంవత్సరం ఆర్డర్లు వచ్చాయి. మూడు నెలల నుంచి ఇదే పనిలో ఉన్నాం.

– సుజయ్‌పాల్, కోల్‌కత్తా

మట్టి విగ్రహాలకే విద్యుత్ అనుమతి



మట్టి విగ్రహాలను నెలకొల్పుతేనే సంస్థ పరంగా విద్యుత్ అనుమతి ఇస్తాం. లేని పక్షంలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రసక్తేలేదు. పర్యావరణ పరిరక్షణకు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి విగ్రహాల తయారీ ఇక్కడ చేపట్టాం. అందరూ సహకరించాలి. మట్టి వినాయకులనే పూజించాలి.

– విజయబాబు, ఆర్జీ–2 జీఎం

ఎస్టీపీపీ కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణిదే

జాతీయ కనీస వేతన సలహామండలి చైర్మన్ గోవర్ధన్

జైపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలని జాతీయ కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ సూచించారు. కనీస వేతనాలను తక్షణం అమలు చేయాలని చెప్పారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో మంగళవారం ఆయన పర్యటించారు. స్థానిక అతిథి గృహం ఆవరణలో ఆయా ఏజెన్సీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో ముఖాముఖిగా చర్చించారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను విన్నవించారు. అర్హత ఉన్నా స్కిల్డ్ వేతనాలు చెల్లించడం లేదని, పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రతి నెలా వేతనాలు సక్రమంగా అందించడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీ నుంచి పెరిగిన వేతనాల ప్రకారం పెండింగ్ వేతనాలను చెల్లించాలని సూచించారు. కార్మికులకు బోనస్ చెల్లించాలని, అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాల కోసం ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్టీపీపీ ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, జీఎం రాజేశ్‌తో సమావేశమై పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి, కార్మికుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. సీఐటీయూ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బీఎంఎస్ రాష్ట్రకార్యదర్శి పులి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భూర్ల లక్ష్మీనారాయణ, బీజేపీ దళితమోర్చ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, డీవైజీఎం పర్సనల్ సాయికృష్ణ, పర్సనల్ మేనేజర్ చారి, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవర్ధన్

సీఐటీయూ జెండా ఎగురవేస్తాం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు



మాట్లాడుతున్న సాయిబాబు

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు సంఘంగా సీఐటీయూ జెండా ఎగురవేసి తీరుతామని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు తెలిపారు. మంగళవారం సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభలను సెంటినరీకాలనీలోని కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ని 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా సవరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే బొగ్గు రంగంలో 20 శాతం వాటాలను విక్రయించిందన్నారు. కార్మిక సమస్యలపై ఒక్క సీఐటీయూకు మాత్రమే చిత్తశుద్ధి ఉందన్నారు. కోలిండియాలో బొగ్గుగని కార్మికుల డిమాండ్ల సాధన, వేజ్ బోర్డులో సంఘం క్రియాశీలక పాత్ర పోషించడాన్ని సంస్థలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో అన్ని ఏరియాల్లో గెలుపునకు ఇక్కడి నుంచే నాంది పలకాలని ఆయన అన్నారు.

పోరాటాల ఘనత సీఐటీయూదే..

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు టి. రాజారావు మాట్లాడుతూ జేబీసీసీఐ నుంచి సింగరేణిని విడదీయాలనే కుట్రను భగ్నం చేసి, కార్మిక సంఘాలను ఐక్యం చేసి జేబీసీసీఐలో కొనసాగే విధంగా విజయం సాధించిన ఘనత సీఐటీయూదేనని అన్నారు. సకల జనుల సమ్మె వేతనాల చెల్లింపు సందర్భంగా లెక్కింపులో అవకతవకలను వెలికితీసి, పది వేల మంది కార్మికుల్లో 3500మందికి తిరిగి చెల్లింపులు చేపట్టేవిధంగా కృషిచేశామన్నారు. సెక్యూరిటీ, షాంపిల్ మజ్దూర్, పారా మెడికల్ సిబ్బందికి కేడర్ స్కీం అమలు చేయాలని కొత్తగూడెం హెడ్డాఫీస్ వద్ద ధర్నా నిర్వహించగా.. కేడర్ స్కీం అమలైందన్నారు. సీఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు రాజారావు, ఎస్సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు మధు, బుర్ర తిరుపతి, బేగ్, కొమరయ్య, ఎస్ఎస్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, మొగిలి, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌ను గెలిపించండి

సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కార్మికుల పక్షాన నిలబడి పోరాడే తమనే ఎన్నికల్లో గెలిపించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలిచే సత్తా హెచ్ఎంఎస్‌కే ఉందన్నారు. ప్రశ్నించే నాయకత్వంపై గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా యాజమాన్యం బదిలీల అస్త్రాన్ని ప్రయోగించిందన్నారు. దీన్ని కార్మిక వర్గం గమనిస్తోందన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న కాలంలో కార్మికులకు చేసిందేమి లేదన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికలను కూడా వాయిదా వేయాలని కుట్రపన్నిందన్నారు. నాయకత్వ విభేదాలతో ముందుకు సాగుతున్న టీబీజీకేఎస్‌ను కార్మికులు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన వకీల్‌పల్లిగనికి చెందిన 17మంది కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ఆయాజ్, పినకాసి మొగిలి, కొమ్ము మధునయ్య తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న రియాజ్

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణ్



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణ్

ఖమ్మంలీగల్: సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జడ్జి ఎం.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పోలీస్ అధికారులు, న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరించే విషయంలో 2012కు ముందు కేసులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ముఖ్యంగా మధిర, సత్తుపల్లి పరిధిలో 2012 ముందు కేసులు ఎక్కువగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి పోలీసులు అధికారులు మరింత తోడ్పాటును అందించాలన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి సెప్టెంబర్ ఒకటినుంచి ముందస్తు లోక్‌అదాలత్ ప్రక్రియ ప్రారంభమవుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎన్.ప్రేమలత, కె.లలితకుమారి, జి.జ్ఞానేశ్వరరావు, ఎం.వెంకటరమణ, వినోద్‌కుమార్, అపర్ణాదేవి, రహెనా, గీతారాణి, సౌమ్య, ప్రాసిక్యూటర్ల అదనపు డైరెక్టర్ ఎస్‌కె.రామారావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



హాజరైన న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు

భద్రాద్రి బాలోత్సవ్‌కు జాతీయస్థాయి గుర్తింపు..

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల

బూర్గంపాడు: భద్రాచలంలో ప్రతిఏటా నిర్వహిస్తున్న భద్రాద్రి బాలోత్సవ్‌కు జాతీయస్థాయి గుర్తింపు దక్కుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లోని తమ క్యాంపు కా ర్యాలయంలో భద్రాద్రి బాలోత్సవ్ ప్రచారపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేశా రు. ఈ సందర్భంగా మంత్రి తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్, అటా, తెలంగాణ సాంస్కృతికశాఖల సంయుక్త ఆధ్వర్యంలో భద్రాద్రి బా లోత్సవ్ నిర్వహించటం శుభపరిణామన్నారు. బాలలలో దాగివున్న నైపుణ్యాలను, సామర్థ్యాలను వెలికితీసేందుకు బాలోత్సవ్ సరైన వేదికవుతుందన్నారు. భద్రాద్రి బాలోత్సవ్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ నవంబర్ 10, 11, 12వ తేదీల్లో భద్రాచలంలో నిర్వహించే భద్రాద్రి బాలోత్సవ్‌కు 15వేలమంది విద్యార్థులు హాజరయ్యే అవకాశాలున్నాయన్నారు. బెక్కంటి శ్రీనివాస్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిక్కసాని శ్రీనివాసరావు, అజీమ్ పాల్గొన్నారు.



ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న మంత్రి తదితరులు

పీజీ ప్రథమ సంవత్సరం ఫీజు చెల్లింపు గడువు పెంపు

ఖమ్మంజెడ్పీసెంటర్: కాకతీయ, శాతవాహన విశ్వవిద్యాలయాల పరిధిలోని పీజీ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఫీజు చెల్లింపు గడువు ఈ నెల 26వ తేదీ వరకు పొడిగించినట్లు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ రాజు కొమరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, సీఏపీ, స్పోర్ట్స్, పీహెచ్‌సీ కేటగిరీ విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన, సీట్ల భర్తీ ప్రక్రియ ఈ నెల 26వ తేదీన కాకతీయ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో జరుగుతుందని పేర్కొన్నారు.

మొయినుద్దీన్ గోల్డ్‌కప్‌కు మనోళ్లు





గుమ్మడి నిశాంత్, టీవీఎస్ నారాయణ

ఖమ్మంస్పోర్ట్స్: ప్రతిష్టాత్మకమైన మొయినుద్దీన్ గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నీకి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం క్రికెటర్లు ఇద్దరు ఎంపికయ్యారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జట్టు తరఫున ఖమ్మానికి చెందిన టీవీఎస్ నారాయణ, భద్రాద్రి కొత్తగూడేనికి చెందిన గుమ్మడి నిశాంత్ ఎంపికయ్యారు.
జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోఆర్డినేటర్ ఎండీ మసూద్‌పాషా ఎంపికైన వారిని ప్రశంసించారు.

హెల్ప్‌లైన్ 181

24 గంటలూ మహిళల ఫిర్యాదులు స్వీకరణ

మగువల రక్షణకు ఎన్నో చట్టాలు



మహిళలే మహారాణులు..కానీ వారిపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయి. వేధింపులకు ఎంతోమంది బలవుతున్నారు. ఈ క్రమలో మహిళలపై జరుగుతున్న దాడులు, లైగింక వేధింపులను అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 24 గంటలు ఫిర్యాదులను స్వీకరించేలా ప్రభుత్వం ఇటీవల '181'హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించింది. మహిళలకు రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించాయి. ఆ చట్టాలపై అవగాహన లేక మహిళలు న్యాయం కోసం పోరాడలేని పరిస్థితులు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో మహిళా రక్షణ చట్టాలపై ప్రత్యేక కథనం.

కొత్తగూడెం: రోజూ రాష్ట్రంలో ఏదో ఒక మూలన, ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై దాడులు, లైగింక వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఎన్ని రక్షణ చట్టాలు తెచ్చినా మహిళలు పరువు కోసం బయటికి వచ్చి ఫిర్యాదులు చేయలేకపోతున్నారు. దీంతో మానవ 'మృగాలు'ఆడపిల్లలను బలి తీసుకుంటున్నారు. దీనికి అడ్డుకట్ట వేయాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ఓ హెల్ప్‌లైన్‌ను ప్రకటించింది. మహిళలు బయటికి రాకుండానే '181'హెల్ప్‌లైన్‌కు డయల్ చేసి తమ ఫిర్యాదులను అందచేయవచ్చు. ఫిర్యాదుదారుల వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. ఇది 24 గంటలు పనిచేస్తుంది. 108, 100ల తరహాలోనే ఈ హెల్ప్‌లైన్ ద్వారా సత్వరమే స్పందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందుకోసం ప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రత్యేక విభాగాన్ని కేటాయించింది. కేవలం ఫిర్యాదులు మాత్రమే కాకుండా మహిళలకు ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కూడా ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్‌ను వేదికగా చేసుకుంది. మహిళలు, మానవ అక్రమ రవాణా తదితర సమస్యలను సైతం ఈ హెల్ప్‌లైన్‌కు వివరించవచ్చు.

మహిళల అణచివేతను నిరోధించే..

సమాజంలోని స్త్రీలను వారి అనుమతితోగాని, అనుమతి లేకుండా గాని పడుపు వృత్తిలోకి పంపటం నేరం. 1956లో తెచ్చిన ఈ చట్టం ద్వారా స్త్రీలకు రక్షణ, భద్రత ఏర్పడింది.

గృహహింస నిరోధ చట్టం(2005)

మహిళలకు పూర్తి స్థాయిలో ఇళ్లలో పడే బాధల నుంచి పూర్తిగా రక్షణ కల్పించే చట్టం. మహిళలను గృహహింస నుంచి పరిరక్షించేందుకు రూపొందించిన ఈ చట్టం 2006, అక్టోబర్ 26 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా శారీరక, మానసిక హింస నుంచి సామాజిక, ఆర్థిక దోపిడి నుంచి కాపాడటం. ఈ చట్టం ద్వారా హక్కులను కల్పించారు. చివరికి మారుపేర్లతో పిలిచినా, అవమానించినా, చెంపదెబ్బలు కొట్టడం, తోయటం, కొరకటం, బలవంతంగా పోర్న్ చిత్రాలు చూపినా ఈ చట్టం కింద నేరంగా పరిగణిస్తారు. ఐపీసీలో పొందిపర్చిన శిక్షలు, రూ.20వేల వరకు జరిమాన విధించవచ్చు. ఈ చట్టం ప్రకారం ఫిర్యాదులు స్వీకరించే అధికారులు స్వీకరణలో, విచారణలో విఫలమై మహిళలకు అన్యాయం జరిగితే వారికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష, రూ. 20వేలు జరిమానా విధించేలా కఠిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

వరకట్న నిషేధ చట్టం (1961)

1961లో కేంద్ర ప్రభుత్వం మొట్టమొదట వరకట్న నిషేధ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం జమ్ము, కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది. దీని ప్రకారం చట్టరిత్యా వరకట్నం తీసుకోవడం కానీ, ఇవ్వడం కాని నేరంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం కట్నం ఇచ్చిన వ్యక్తికి, తీసుకొనే వ్యక్తికి 6 నెలల కారాగార శిక్ష లేదా రూ 5వేల జరిమానా, లేదా రెండు గానీ విధించవచ్చు. 1964లో ప్రవేశపెట్టిన హిందూ వివాహ చట్టం ద్వారా మహిళ కుటుంబంలో వరకట్నం, తదితర సమస్యలు ఏర్పడినప్పుడు చట్టరిత్యా భర్త నుంచి విడిపోయేందుకు హక్కు ఉంది. విడిపోయిన అనంతరం ఆమె జీవన భృతి నిమిత్తం భర్త ఆదాయం నుంచి కొంత కేటాయిస్తారు.

నేర బాధితులకు కేంద్ర సహాయ నిధి

- పలు రకాల నేరాలకు గురైన బాధితులకు కేంద్ర సహాయ నిధి తరపున ఆర్థిక సాయం చేస్తారు.
- యాసిడ్ దాడి బాధితులకు రూ.3 లక్షలు
- అత్యాచార బాధితులకు రూ. 3 లక్షలు
- లైంగిక వేధింపులకు గురైన బాలికకు రూ. 2 లక్షలు
- దాడిలో మరణించినప్పుడు రూ. 2 లక్షలు
- పూర్తి అంగవికలాంగురైతే రూ.2 లక్షలు
- పాక్షికంగా అంగవైకల్యం పొందితే రూ.లక్ష

నిర్భయ చట్టం లేదా నేర న్యాయ(సవరణ) చట్టం (2013)

ఢిల్లీలో 2012 డిసెంబర్ 16న బస్సులో ఓ యువతిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ చట్టం 2013 ఏప్రిల్ 3 నుంచి జమ్మూ, కాశ్మీర్ మినహా దేశమంతా అమలులోకి వచ్చింది. దీనిలో రూపొందించిన కఠిన నియమాలు ద్వారా మహిళలకు అన్ని విధాలుగా రక్షణ కల్పించేలా చేశారు. ఈ చట్టం ప్రకారం మెదక్ జిల్లా కోర్టు 22 సంవత్సరాల జైలు శిక్షను ఓ నిందితునికి విధించటం విశేషం.

అసిస్టెడ్ టెక్నాలజీ(కంట్రోల్) చట్టం

అద్దె గర్భాల(సరోగసి) వ్యాపారాన్ని నియంత్రించే చట్టం. విడాకులు తీసుకున్నవారు, ఒంటరి మహిళలు, వైదవ్యం పొందిన వారు అద్దె గర్భం ధరించేందుకు చట్టపరమైన నియమ నిబంధనలు ఉండాలని జాతీయ మహిళా కమిషన్ సూచన మేరకు రూపొందించారు. వీటితో పాటు పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధ చట్టం(2013), లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించే చట్టం (2012)లతో పాటు ఇంకా పలు రకాల చట్టాలు ఉన్నాయి.

లింగ ఎంపిక నిషేధచట్టం (1994)(పీఎన్‌డీటీ యాక్ట్)

ఈ చట్టం 1996 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం లింగనిర్ధారణకు తోడ్పడే 'అమ్మియోసెంటాసిస్'ను, క్రానిక్ విల్లే బయోప్సి వంటి పరీక్షలు జరపటం నేరం. కేవలం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వద్ద నమోదు చేసుకుని అనుమతి పొందిన వైద్యులు, సంస్థలు మాత్రమే అనుమతి మేరకు నిర్వహించాలి.

12



మన కొత్తగూడెం

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం । ఆగస్టు । 23 । 2017

వెండితెర



తెలుగు:
నిన్నుకోరి : మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), శమం తకమణి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). ఫిదా: దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), ఫిదా: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), డీజే: శ్రీపూర్ణ (కొత్తగూడెం), శమం తకమణి: వేణుగోపాల్ (పాల్వంచ), దండుపాల్యం-2: శాంతి, (పాల్వంచ), దండుపాల్యం-2: పరమేశ్వరి (కొత్తగూడెం)

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

పాల్వంచరూరల్: ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం కోరారు. మండల పరిధి నాగారం పంచాయతీ రేపల్లెవాడలో మంగళవారం సీపీఐ నాయకులు వీసంశెట్టి వెంకటేశ్వర్ల 40వ వర్ధంతి సభను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, కొమ్ముదరవు ఆదాం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

పాల్వంచ: కొత్తగూడెం శ్రీనగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడవల్లి కృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవతన్, రాసపల్లి సురేష్ పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణ పోరాటాలకు సిద్ధం కావాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన ఏఐఎస్‌ఎఫ్ పట్టణ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాసభలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జెల సందీప్, నాయకులు పాలవత్తి రాజు, ఎస్‌కె.ఫహీంఖాన్, చాంద్‌పాషా, జర్పుల ఉపేందర్, కరిష్మా, శివ పాల్గొన్నారు.

నేడు ప్రపంచ జానపద జాతర

కొత్తగూడెంరూరల్: ఈ నెల 23న పాల్వంచలో ప్రపంచ జానపద జాతర-2017ను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. పాల్వంచలోని సీతారామ కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ జానపద జాతరకు ప్రజలందరూ హాజరుకావాలని, గ్రామీణ జీవన శైలిని ప్రతిబింబింపజేసే ఈ జానపద జాతర ప్రజల్లో దాగి ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక మండలితో సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

తప్పిన ప్రమాదం



సింగరేణి(కొత్తగూడెం): కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టని కారణంగా చెట్టుపడి విద్యుత్ సరఫరా ఉన్న విద్యుత్ లైన్ తెగింది. విజయవాడ-భద్రాచలం ప్రధాన రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు విస్తరణకు అడ్డువస్తున్న చెట్లను కాంట్రాక్టర్లు తొలగిస్తున్నారు. ఈ పనులు నిర్వహణ సమయంలో కాంట్రాక్టర్లు సిబ్బందితో చెప్పి విద్యుత్‌ను నిలిపివేసి పనులు చేయించాల్సి ఉంది. సదరు కాంట్రాక్టర్లు కనీసం విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయకుండా పనులు చేపట్టటంతో నరికిన చెట్టు విరిగి విద్యుత్ లైన్ రెండు దుకాణాలపై పడటంతో దుకాణాల షెట్టర్లు, కొంత మెటీరియల్ దెబ్బతిన్నది. ఆ సమయంలో మనుషులు ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో దుకాణ యజమానులు, కాంట్రాక్టర్ల మధ్య వాగ్వాదం జరిగింది.

వారసులకే పరిహారం ఇవ్వాలి

పాల్వంచరూరల్: సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్టు కింద జరుపుతున్న భూ సేకరణలో 1/70 చట్టం పరిధిలో పట్టాలు ఉన్న వారసులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు రమేష్ కోరారు. మంగళవారం ఈ సమస్యపై సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శ్రీరాములను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. 1/70 పరిధిలోని అసైన్‌మెంట్ పట్టాలు కలిగి ఉన్న రైతులకు భూమి కోల్పోయే వారిలో పట్టాదారులుగాని, వారి వారసులకుగాని మాత్రమే నష్టపరిహారం చెల్లించాలి, కానీ ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పేర్లను కూడా ప్రకటించారన్నారు. ఒడ్డురామారంలో భూములు కోల్పోతున్న రైతు పట్టాదారులకు కానీ వారి వారసులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. గుగులోతు శ్రీరాం, ధర్మ, లావుడ్యా రవి, తేజవత్‌మాలు, నాగులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

– ఈయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రావు

కొత్తగూడెంఅర్బన్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఈయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో గేటు వద్ద సామూహిక దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఏప్రిల్ 2017 నుంచి రావాల్సిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని, ప్రైవేటు బస్సుల ఆక్రమ రవాణాను అరికట్టాలన్నారు. దీంతో పాటు అద్దె బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను పెంచాలని, అన్ని ఖాళీలను రెగ్యూలర్ ప్రాతిపదికన రిక్రూట్ మెంట్ చేయాలన్నారు. నాణ్యమైన విడి భాగాలను సరఫరా చేసి మారుతున్న టెక్నాలజీని అనుసరించి మెకానిక్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. తొలుత నిరాహర దీక్ష శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో సెక్రెటరీకెవీఎన్‌బీ రావు, ఆర్‌ఎన్.సింగ్, బి.సైమన్, కేవీస్ కుమార్, అప్పారావు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్టీసీలో ఈయూ దీక్ష చేస్తున్న దృశ్యం

సంక్షిప్త సమాచారం

ఎస్సీలకు ప్రాధాన్యం కల్పించాలి

సింగరేణి(కొత్తగూడెం): పోస్టుల భర్తీలో సింగరేణి యాజమాన్యం ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగఅవకాశం కల్పించినట్లుగానే ఎస్సీ అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంకటి శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, రమేష్, సంగీతరావు, పోషం శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బోరు బావి పూడ్చివేత

పాల్వంచ: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి రోడ్‌లో పాడుబడిన బోరు బావిని పోలీస్ సిబ్బంది పూడ్చి వేశారు. మంగళవారం డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో బోర్ బావిని సిబ్బంది రాళ్లు, మట్టి పోసి పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ బోరు బావుల్లో చిన్నపిల్లలు పడి చనిపోతున్నారని, ఎక్కడ ఉన్నా వాటిని తక్షణం పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్, హోంగార్డులు

40 లీటర్ల గుడుంబా స్వాధీనం

కొత్తగూడెంక్రైం: జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం తిమ్మంపేట క్రాస్‌రోడ్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆటోలో తరలిస్తున్న 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారాను తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుని, శేఖర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, ఎస్కె బాబా, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మల్సూర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అధ్యాపకుల నిరసన

కొత్తగూడెంరూరల్: దేశవ్యాప్తంగా 7వ వేతన సవరణకు సిఫారసులు డిగ్రీ అధ్యాపకులకు అమలు చేయాలని మంగళవారం చేపట్టిన నిరసనలో భాగంగా లక్ష్మీదేవిపల్లిలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సౌభాగ్యలక్ష్మి, వై.చిన్నప్పయ్య, ఏజే విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్‌తో విద్యార్థులకు నష్టం

మంచుపల్లి: ప్రభుత్వం తీసుకరాబోతున్న డిటెన్షన్ విధానం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని దానిని తక్షణమే విరమించుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సమావేశంలో బాలరాజు,సతీష్,హరికృష్ణ,మంగీలాల్,రాజు పాల్గొన్నారు.

Zone Guide

సామూహిక సెలవును విజయవంతం చేయాలి

పాల్వంచరూరల్: తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్1న తలపెట్టిన సామూహిక సెలవును విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు రామకృష్ణ కోరారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 1న జరపతలపెట్టిన సామూహిక సెలవు వాల్‌పోస్టర్ ను మంగళవారం తహసీల్దార్ బి.గన్యా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె.ప్రభాకర్, వై.రామకృష్ణ, జె.యకూబ్, పూర్ణచందర్‌రావు, ప్రభావతి, జీసురేష్, బి.మురళి పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో రెండో దఫాలో నిర్వహిస్తున్న ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఖాళీల ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లను భర్తీ చేస్తామని వివరించారు.

5న మెగా హెల్త్ క్యాంపు విజయవంతం చేయాలి

పాల్వంచ: సెప్టెంబర్ 5వ తేదీన స్థానిక వర్తక సంఘ భవన్‌లో స్మైల్ ఇండియా, లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెర సాని, లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని క్లబ్ ప్రతినిధులు ఆరుద్ర సత్యనారాయణ, పాకాలపాటి రోశయ్య చౌదరి అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాలకు నంబర్ 98491 98712 సంప్రదించాలని కోరారు.

నేడు సామాజిక సంఘాల సన్నాహక సమావేశం

పాల్వంచ: నేడు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా సామాజిక సంఘాలు సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మెరుగు ముత్తయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా, ఆవాజ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

24న ట్రేడ్ అప్రంటీస్‌షిప్ ఎంపికలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రభుత్వ ఐటీఐల్లో ఈనెల 24న ట్రేడ్ అప్రంటీస్ షిప్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్ వారు ఫిట్టర్, మెషనిస్ట్, వెల్డర్లలో అప్రంటీస్‌షిప్ కోసం ఎంపికలు చేసుకుంటారని తెలిపారు. ఇప్పటి వరకు ఐటీఐ పూర్తిచేసిన వారు, ఫైనల్ పరీక్షలు రాసినవారు ఈ ఎంపికలకు అర్హులని వివరించారు. ఈ నెల 24న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు రుద్రంపూర్ ప్రభుత్వ ఐటీఐలో జరిగే ఎంపికలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అస్సాం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అస్సాం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అస్సాం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచ్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అస్సాం
2) అస్సాం, మేఘాలయ
3) అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అస్సాంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బందార్ పుంచ్ శిఖరం
2) జనసార్ కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3[rd] of a job. B takes 3 days to complete 1/6[th] of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?





a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A ⇒ $\frac{1}{3}$rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
∴ $? = 5^3 = 125$ ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఎస్సీలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

- ఎస్సీ రుణాల మంజూరులో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానం
- రాష్ట్రంలో ఎస్సీల విదేశీ విద్యకు రూ.42 కోట్లు ఖర్చు
- విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

కొత్తగూడెంరూరల్: తెలంగాణలో ఎస్సీలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తూ కోట్లాది రూపాయాలు ఖర్చు చేస్తుందని విద్య, స్వయం ఉపాధికి పెద్దపీట వేసి ఎస్సీలను ఆదుకుటుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 210 ఎస్సీ విద్యార్థులకు గాను విదేశీ విద్యకు రూ.42 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రతి ఏడాది రెండు దఫాలు గా, ఒక్కొక దఫా 30 మంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ. 20 లక్షలు విద్య కోసం ఖర్చు చేస్తుందన్నారు. తెలంగాణలో ఎస్సీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయటంలో 2017– 18లో జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. జిల్లాకు ఈ ఏడాది 2542 యూనిట్‌లగాను, ఈ యూనిట్లుకు రూ. 40కోట్ల 15లక్షల నిధులు కేటాయించారన్నారు. ఊబర్ కంపెనీ సహకారంతో రాష్ట్రంలో డైవర్‌కమ్, ఓనర్ 500 క్యాబ్‌లకు సెప్టెంబర్ 4 తేదీన ఇవ్వనున్నామని, ఇందులో జిల్లాలో 103మంది రిజస్ట్రేషన్ చేసుకోగా 13మందిని గుర్తించామన్నారు. అనంతరం జిల్లా షెడ్యూల్ సంక్షేమ శాఖ అభివృద్ధి అధి కారి మహేశ్వర్ మాట్లాడారు. ఈఏడాది 2542 యూనిట్‌లకుగాను ఆగస్టు 15తేదీ వరకు 6700 దరఖాస్తులు రిజిస్టేషన్ చేయించుకున్నారని, త్వరలో వీరికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో మోదుకూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించే వారికి సహకారం అందిస్తాం

- ప్రారంభమైన జెన్‌కో ఇంటర్ ప్రాజెక్ట్ టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ పోటీలు
- హాజరైన టీఎస్ జెన్‌కో డైరెక్టర్ సీ.రాధాకృష్ణ



మాట్లాడుతున్న టీఎస్ జెన్‌కో డైరెక్టర్ రాధాకృష్ణ

పాల్వంచ: క్రీడల్లో పోటీతత్వం అవసరమని, మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఉద్యోగులు కృషి చేయాలని, అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని టీఎస్ జెన్ కో డైరెక్టర్ సీ.రాధాకృష్ణ అన్నారు. కేటీపీఎస్ 5,6 దశల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ధర్మల్ రిక్రియేషన్ క్లబ్ నందు టీఎస్ జెన్ కో ఇంటర్ ప్రాజెక్ట్ టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వీటిని జెన్‌కో డైరెక్టర్ సీ.రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. శారీరక ధృడత్వం కోసం ఎప్పుడు వ్యాయామం అవసరమన్నారు. పోటీలకు కేటీపీఎస్ ఓఅండ్ఎం, 5,6 దశలు, శ్రీశైలం, కేటీపీపీ(భూపాల్‌పల్లి), జూరాల, విద్యుత్‌సౌధ జట్లు పాల్గొన్నాయి. క్రీడలను జెన్‌కో స్పోర్ట్స్ సెక్రటరీ లోహిత్ ఆనంద్ పర్యవేక్షించారు. కార్యాక్రమంలో కేటీపీఎస్ ఓఅండ్ఎం, 5,6 దశల సీఈలు జె.సమ్మయ్య, టీఎస్ఎన్.మూర్తి, ఎస్ఈలు సంజీవయ్య, కిషన్, ప్రసాద్, ఎలయ్య, స్పోర్ట్ సెక్రటరీ వీరస్వామి, వైటీఎంకె రాజు, పిలే శ్రీనివాస్, కట్టా శ్రీధర్, బి,రామారావు, ఖాన్ పాల్గొన్నారు.

ఉద్యోగులు వృత్తిలో నైపుణ్యం సాధించాలి

- సహోద్యోగులతో సమన్వయం అవసరం
- శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



పుస్తకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

పాల్వంచ: ఉద్యోగులు వృత్తిలో నైపుణ్యం కలిగి ఉండటంతో పాటు సమర్ధవంతంగా, పారదర్శకంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు శిక్షణా కార్యాక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మంగళవారం స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు ఈ లెర్నింగ్ మాడిఫైడ్, మాడ్యూల్స్‌పై మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యాక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎక్కువ, తక్కువ అనే భావన విడనాడి సిబ్బందితో కలిసి మెలసి విధులు నిర్వహించినట్లయితే ఆ కార్యాలయంలో ఆహ్లాదకరమైన వాతావరణ నెలకొంటుందని, కార్యాలయ సిబ్బందితో మనస్ఫూర్తితో మెలగాలన్నారు. వృత్తిలో క్రమశిక్షణ అవసరమని, పాలనా యంత్రాంగం కొందరు వ్యక్తులకే పరిమితమైనది కాదు కాబట్టి అధికారి తాను పనిచేస్తున్న శాఖలోని సహోద్యోగులతో, వ్యక్తులతో సమన్వయంతో విధులు నిర్వహించడం అవసరమన్నారు. బుధవారం జరిగే శిక్షణ కార్యక్రమాలో జిల్లా అధికారి తదుపరి అధి కారులు హాజరు కావాలని, గురువారం సంక్షేమ పాఠశాలల హెచ్ఎంలు ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాడ్యూల్స్‌కు సబంధించిన వివరాలు వివరించారు.

సామాజిక ఆర్థిక ముఖ చిత్రం పుస్తకాల విడుదల

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2017 నిన్నటి నేపథ్యం, రేపటి సంకల్పం పుస్తకాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆవిష్కరించారు.
ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ పుస్తకాలను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని గిరి జన సంక్షేమశాఖ ఉప సంచాలకులకు సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి బాలశౌరి, జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి, డీఆర్‌డీఓ జగత్‌కుమార్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

భాస్కర్ గౌడ్‌కే మున్సిపల్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు

పాల్వంచ:

ప్రస్తుతం మున్సిపాలిటీలో ఇన్‌చార్జి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న డీఈ భాస్కర్ గౌడ్‌కే పూర్తిస్థాయి కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు మంగళవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టీకె.శ్రీదేవి నుంచి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న జి.రాజిరెడ్డి గత జూన్ 30న పదవీ విరమణ చేయడంతో కమిషనర్ పోస్టుకు ఖాళీఏర్పడింది. దీంతో అప్పటి నుంచి డీఈ భాస్కర్ గౌడ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించా రు. అయితే గత రెండు నెలలుగా సిబ్బంది జీతభత్యాలు, ప్రజల ధృవీకరణ పత్రాల జారీ, ఇతరత్ర కార్యాలయ బిల్లులు నిలిచి పోవడంతో ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఈ క్రమంలో పూర్తిస్థాయి కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.



భాస్కర్ గౌడ్





ములకలపల్లి మండల పరిధిలోని రాజపేట గ్రామా శివారులో సాకివాగుపై నిర్మించిన బిడ్జి శిథిలావస్థకు చేరింది. అసలే అది పాల్వంచ నుండి దమ్మపేటకు ప్రధాన రహదారి. బ్రిడ్జిపై పోసిన తారురోడ్డు అంతా గుంతలుగా ఉండి ద్విచక్రవాహనాలు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోయింది. వాల్స్ ఇరిగి ప్రమాదసంకేతాలుగా కనిపిస్తున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

చదువులు సాగేదెట్లా..?!

- 160 మంది విద్యార్థులకు మూడే గదులు
- శిథిలావస్థలో పాత భవనాలు
- అవస్థలు పడుతున్న బెండాలపాడు పాఠశాల విద్యార్థులు



పెచ్చులూడుతున్న పైకప్పు



శిథిలావస్థలో ఉన్న బెండాలపాడు పాఠశాల భవనం

చంద్రుగొండ:

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన బెండాలపాడులోని ప్రాథమికోన్నత పాఠశాల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ పాఠశాలలో 1 నుండి 8 తరగతులు చదివే 160 మంది విద్యార్థులున్నారు. అయితే సరిపడా తరగతి గదులు లేవు. ఉన్న భవన సమూదాయాలు శిథిలమయ్యాయి. ఎనిమిది తరగతుల నిర్వహణకు మూడు గదులే ఉండడంతో చెట్ల కింద చదువు సాగుతోంది. వర్షాలు పడితే ఇక తరగతుల నిర్వహణ ఉండదు. ఈ పాఠశాలలో 90 శాతం గిరిజన విద్యార్థులే ఉన్నారు. పాఠశాల ప్రాంగణానికి ప్రహరీ కూడా లేకపోవడంతో పశువులు, కుక్కలు సంచారం చేస్తున్నాయి. మరోవైపు ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పాఠశాల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. సరిపడా గదులు లేకపోవడంతో విద్యాబోధన చేయలేని పరిస్థితి నెలకొంది. వర్షం వస్తే ఏం చేయాలో మాకు అర్థం కావడం లేదు.
– గ్రిజెల్డా, ప్రధానోపాధ్యాయురాలు



ఆనవాళ్లు కోల్పోయిన తరగతి గది

చర్యలు తీసుకోవాలి



పాఠశాలలో కనీస సదుపాయాలు లేవు. విద్యార్థులకు కూర్చునేందుకు గదులు లేవు. ఈ పరిస్థితిని అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు వివరించాం. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి. – బి.రతన్‌సింగ్, ఉపాధ్యాయుడు

న్యూస్‌బాక్స్

నిబంధనలు పాటించాలి



కమిటీ సభ్యులతో మాట్లాడుతన్న ఎస్సై

ములకలపల్లి: గణేష్ ఉత్సవాల్లో తప్పకుండా నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై రవీందర్ ఉత్సవ కమిటీలకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసుల అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయవద్దని, డీజే సౌండ్స్, జూదాలు, డబ్బు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతులు ఉండాలి

దమ్మపేట: గ్రామాల్లో నిర్వహించే గణపతి ఉత్సవాలు, మండపాలకు పోలీసు, విద్యుత్ శాఖల అనుమతులు తప్పక ఉండాలని దమ్మపేట ఎస్సై జలకం ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పలు గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. విగ్రహాలను ఏర్పాటు చేసేవారు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమాచారం ఇవ్వాలని, నిబంధనలు పాటించాలని సూచించారు. సమావేశంలో ఏఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది లక్ష్మణ్‌చౌదరి, నరసింహారావు, వెంకన్న, రామారావు, భవాని, సుబ్బారావు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన

చంద్రుగొండ: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట మంగళవారం ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు పలువురి పరామర్శ

దమ్మపేట: ఇటీవల అనారోగ్యానికి గురైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం మండలానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లో పరామర్శించారు. దమ్మపేట మండలంలోని నాచారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ రైతు సంఘం నాయకుడు యెల్లిన రాఘవరావు కలసి పరామర్శించి, నాచారంలో చేపట్టిన పనులను మంత్రికి వివరించారు. దమ్మపేట, నాగుపల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, బీసీ సంఘం నాయకుడు రాయల నాగేశ్వరరావు కూడా మంత్రిని కలిశారు. వారితోపాటు దమ్మపేట సర్పంచ్ ఆంగోత్ బాలాజీ నాయక్, మందలపల్లి మాజీ ఎంపీటీసీ కాసిన శ్రీనివాసరావు, పట్వారీగూడెం సర్పంచ్ కొర్సా సునీతసాగర్ ఉన్నారు.



మంత్రిని కలిసిన సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలాజీ

ప్రైవేట్ వైద్యుల హర్షం

దమ్మపేట: ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి లక్ష్మారెడ్డి ప్రకటన చేయడం పట్ల ఆ సంఘం మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం దమ్మపేటలో జరిగిన ఆ సంఘం సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ నల్లగట్ల కృష్ణకుమార్ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో తమకు సముచిత గౌరవం దక్కిందని, తర్వాత తమను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తిరిగి తమను గుర్తించడంతో హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండీ వాహబ్, ప్రధాన కార్యదర్శి ఫైజుద్దీన్, డాక్టర్ అళగిరి శ్రీధర్(చిన్నా), ఆలీ, దస్తగీర్, ఫృధ్వీ పాల్గొన్నారు.

పోస్టు బాక్స్‌కు వినతి

అశ్వారావుపేటరూరల్: తపాల ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఉద్యోగులు పోస్టు బాక్స్‌కు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ(ఆలిండియా గ్రామీణ డాక్ సేవర్స్ యూనియన్) కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షుడు ఐ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ.. తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్కే లాల్ అహ్మద్, దుర్వాసరావు, ఎండి ఫైజూద్దీన్, వెంకటేశ్వరరావు, పాశం రామారావు, ఎండి యాఖుబ్ పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

గణపతి పూజకు వేళాయే..

నవరాత్రులకు సిద్ధమవుతున్న మంటపాలు ● విక్రయాలకు ఉంచిన విగ్రహాలు





గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాట్లు చేస్తున్న మండపం

దమ్మపేట: వినాయక చవితి ఉత్సవాలకు మండలంలోని గ్రామాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 25న(శుక్రవారం) వినాయక చవితి పండుగ. దమ్మపేటతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ ఏడాది గణపతి ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. దమ్మపేటలో గాంధీబొమ్మ సెంటర్, లక్ష్మీ మెడికల్ సెంటర్, కొత్తపేట, అర్బన్ కాలనీ, బంజరా కాలనీలతో పాటు మరి కొన్ని వీధుల్లో గణపతి ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. వాటితో పాటు మందలపల్లిలో ప్రెస్‌క్లబ్ పాత కార్యాలయం వద్ద, ముష్టిబండ, వడ్లగూడెం, మొద్దులగూడెం, నాయుడుపేట, నాచారం, నాగుపల్లి, శ్రీరాంపురం, మొండివర్రె, గండుగులపల్లి, పట్వారీగూడెం, అంకంపాలెం గ్రామాలతో పాటు, పలు గిరిజన గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరపటానికి ఏర్పాట్లు చేస్తుండగా, మరికొన్ని చోట్ల ఏడు రోజులు, మరి కొన్ని చోట్ల ఐదు రోజులు గణపతి ఉత్సవాలు నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. దమ్మపేటలోని పలు చోట్ల భారీ సెట్టింగుల నడుమ గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని ఆయా సెంటర్ల ఉత్సవ నిర్వహణా కమిటీలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా ఏర్పాట్లను ప్రారంభించారు.

సమయపాలన పాటించాలి

ములకలపల్లి: ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు పరిశీలకులు డాక్టర్ సింగరాజు అన్నారు. మంగళవారం మంగపేట పీహెచ్‌సీని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందితో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించేందుకు వైద్యశాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి అందుబాటులో లేకపోతే, వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న సింగరాజు

ప్రజావ్యతిరేక పాలనను ప్రతిఘటిద్దాం

చండ్రుగొండ: ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్రరాష్ట్ర పాలకుల విధానాలను ప్రతిఘటిద్దామని టీమాస్ ఫోరం జిల్లా ఆహ్వానితులు మచ్చా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. చండ్రుగొండలో మంగళవారం జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న ప్రజా సంఘాల (టీమాస్‌ఫోరం) సమావేశం కొత్తగూడెంలోని క్లబ్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కొత్తగూడెంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్డీ జానిమియా, వారాధి సత్యనారాయణ, సోమూ కృష్ణమాచారి, బేతి సోమయ్య పాల్గొన్నారు.

మూతబడిన బ్యాంకులు

అశ్వారావుపేటరూరల్: సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం బ్యాంకు ఉద్యోగులంతా సమ్మె చేపట్టడంతో బ్యాంకులన్నీ మూతపడ్డాయి. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్, ఏన్‌జీబీ, మండల పరిధిలోని వినాయకపురంలోని ఎన్‌జీబీ, ఆంధ్రా బ్యాంక్‌లు ఉదయం నుంచి సాయంత్రం వరకు తెరుచుకోలేదు. దీంతో బ్యాంక్ ఖాతాదారులు నగదు విత్‌డ్రా, డిపాజిట్లు, ఇతర లావాదేవిల కోసం ఇబ్బందులు పడ్డారు. అలాగే ఏటీఎంలలో కూడా సరిపడ నగదు లేకపోవడంతో ఖాతాదారులు ఇక్కట్లు పడ్డారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్‌కు సన్మానం



అశ్వారావుపేటరూరల్: భద్రాది కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్‌గా ఎన్నికైనా తుమ్మా రాంబాబుకు మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. స్థానిక సాయిసుమన్ సినిమా హాల ఆవరణలో మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి ఆధ్వర్యంలో రాంబాబును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్ దావుద్‌ఖాన్, సంగా ప్రసాద్, శాఖ చక్రధర్‌రావు, నాగమహేశ్వరరావు, శ్రీను, జుజ్జురపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జలమయమైన వీధులు

దమ్మపేట: మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు వీధులు జలమయమయ్యాయి. దమ్మపేట నుంచి అప్పారావుపేట వెళ్లే రోడ్డును ఇటీవల విస్తరించడంతో రోడ్డు ఎత్తు పెరిగింది. దీంతో అంతర్గత రోడ్లు వర్షపునీటితో నిండిపోతున్నాయి.

వరదనీటితో పోటెత్తిన ఒక వీధి



ఎంఆర్ వ్యాక్సిన్లు తప్పక వేయించాలి

అశ్వారావుపేటరూరల్: చిన్నారులకు మీజిల్స్, రుబేల్లా వ్యాక్సిన్లు తప్పక వేయించాలని పీహెచ్‌సీ వైద్యులు ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తిరుమలకుంట, వినాయకపురం, మామిళ్లవారిగూడెం, జమ్మిగూడెం, అనంతారం, గాండ్లగూడెం, కన్నాయిగూడెంతోపాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం చిన్నారులకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు విజయలక్ష్మి, రాధాబాయి, జయ, అంగన్‌వాడీ కార్యకర్త పల్లెల సత్యవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'పామాయిల్'తో లాభాలు

చండ్రుగొండ: పామాయిల్ సేద్యంలో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానశాఖ డివిజన్ సంచాలకులు సందీప్ రైతులకు సూచించారు. చండ్రుగొండలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పామాయిల్ సేద్యంపై రైతులకు అవగాహన సదుస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వినియోగించుకుని పామాయిల్ సేద్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి ఏఓ అరుణ, ఉపాధి ఏపీఓ ఉదయశ్రీ, గోద్రేజ్ అగ్రోటెక్ బాధ్యులు జిలాని, శివన్నారాయణ పాల్గొన్నారు.

ఏసీఎంఓకు వినతి

అశ్వారావుపేటరూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదిన చేపట్టనున్న సామూహిక సెలవుల కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ మంగళవారం ఐటీడీఏ ఏసీఎంఓ రమణయ్యకు టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి హీరలాల్, శ్రీనివాస్ కాంప్లెక్స్ హెచ్ఎం సేవా, డివిజన్ నాయకులు చిట్టిబాబు, ఏటీఎఫ్ మండల అధ్యక్షులు కృష్ణయ్య ఉన్నారు.

క్లుప్తంగా..

గోపాల్‌రావుకు పలువురి పరామర్శ

చండ్రుగొండ: మండలంలోని గానుగపాడు సొసైటీ చైర్మన్ ఇంజం గోపాలరావును టీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన గోపాలరావు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. టీఆర్ఎస్‌పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు గోపాలరావును పరామర్శించారు.

పాఠశాలను సందర్శించిన ఏసీఎంఓ

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని సున్నంబట్టి, అనంతారం ఆశ్రమ పాఠశాలలు, సున్నంబట్టి ప్రాథమిక పాఠశాలలను భద్రాచలం ఐటీడీఏ ఏసీఎంఓ రమణయ్య మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం, వసతులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనతోపాటు హెచ్ఎంలు కోటయ్య, మోహన్ లాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేటరూరల్: ఐటీడీఏ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్దం వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. ఏటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కావడిగుండ్ల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొర్రి వెంకటేష్, నారం శ్రీనివాస్, కందుల రామిరెడ్డి, డీ చలమారావు, కే రవికుమార్, కే బాబురావు, కే.శ్రీను, ఎం రాంబాబు ఉన్నారు.

దీక్షకు హాజరు కావాలి

ములకలపల్లి: మండలంలో ఉపాధ్యాయులంతా సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రలో నిర్వహించే దీక్ష కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా హాజరు కావాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి పి. పూర్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ములకలపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ఎదటు వారు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ ఈఏఏ మండల అధ్యక్షులు కె.నారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సదుపాయం కల్పించండి

చండ్రుగొండ: మండలంలోని పోకలగూడెం పంచాయతీ వెంకటియాతండా శివారులో నాలుగేళ్ల క్రితం ఇందిర జలప్రభ ద్వారా ఏర్పాటు చేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఎన్డీ సబ్ డివిజన్ కార్యదర్శి ఉమర్ కోరారు. వెంకటియాతండాలో మంగళవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోర్లు వేసిన తరువాత, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారని లైన్లు లాగకుండా ఆపేశారని, అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు వరికూటి వెంకట్రావ్, బాణోత్ భద్రు, రాము, రవి, తారాచంద్, దూప్‌సింగ్, రమేష్, భీక్యా, వీరన్న పాల్గొన్నారు.

హలో సాక్షి..

భద్రాచలం	99080 81167
భద్రాచలం టౌన్	84668 48560
భద్రాచలం అర్బన్	73969 49216
దుమ్ముగూడెం	81794 25970
పర్ణశాల	88971 24214
చర్ల	94407 15927

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | ఆగస్టు | 23 | 2017
మన భద్రాచలం



భద్రాచలం: పట్టణంలోని ఐటీడీఏ వెనుక గల రాజీవ్ నగర్ కాలనీలో అంతర్గత రహదారులు లేవు. దీని వల్ల ఇబ్బంది పడుతున్నాము. కాలువలపై కల్వర్టులు కూడా లేకపోవటంతో సిమెంట్ దిమ్మెలను వంతెనలుగా చేసికొని, వాటి సాయంతో దాటుతున్నాము. వెంటనే రోడ్లు వేయాలి.

పంపిన వారు: బూరం అనిల్, రాజీవ్‌నగర్ కాలనీ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

శిథిల భవనాల్లో పాఠాలు

- బడికి వెళ్లాలంటే భయపడుతున్న పిల్లలు
- రోజు విద్యార్థులపై పడుతున్న స్లాబ్ పెచ్చులు
- అసంపూర్తిగా ఉన్న పాఠశాల అదనపు భవనం

పర్ణశాల:

బడులకు గంతులేసుకుంటూ రావల్సిన పిల్లలు బడి అంటేనే భయపడుతున్నారు. తల్లిదండ్రులు బలవంతంగా బడికి పంపినా చదువు మీద శ్రద్ధ చూపలేకపోతున్నారు. ఏ నిమిషంలో స్లాబు పెచ్చు పడుతుందో తెలియక అందోళన చెందుతున్నారు. కనీసం పిల్లలు పాఠశాల లోపలికి వెళ్లడానికి మెట్లు కూడా సరిగా లేవంటేనే ఈ పాఠశాల స్థితి అద్దం పడుతుంది. అదనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనం మధ్యలో నిలిచిపోయింది. ఇది మండలంలోని సుజ్ఞానపురం పాఠశాల దుస్థితి. ఎప్పుడు కూలుతుందో తెలియని పాఠశాలలోనే తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నారు. దీంతో పిల్లలను బడికి పంపడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు.

మధ్యలోనే నిలిచిన అదనపు తరగతి గదులు..

పాఠశాల శిథిలావస్థకు చేరడంతో అధికారులు నూతనంగా అదనపు భవనం నిర్మాణ పనులను 2015 సంవత్సరంలో ప్రారంభించారు. కాని కాంట్రాక్టర్ బిల్లులను మార్చుకొన్ని నిర్మాణ పనులను మధ్యలోనే నిపివేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో మూడేళ్లుగా భవన నిర్మాణం మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయింది. అదనపు తరగతుల నిర్మాణం కోసం తెచ్చిన నిర్మాణ సామాగ్రిని సైతం కాంట్రాక్టర్ తరలించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వంట షెడ్ లేదు, మరుగుదొడ్లు ఉపయోగపడవు...

ఈ పాఠశాలకు వంట షెడ్ లేకపోవడంతో ఆరుబయటే వంటవార్పు చేయాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో వండటానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. రెండు సంవత్సరాల క్రితం వంటషెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఇప్పటి వరకు పనులను ప్రారంభించ లేదు. మరుగుదొడ్లు ఉన్నా అవి శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుంది. పాఠశాల చుట్టూ పొదలు వుండడంతో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉందని, ఇప్పటికైన అధికారులు స్పందించి పాఠశాల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





శిథిలావస్థలో వున్న పాఠశాల భవనం (ఇన్‌సెట్) స్లాబ్ పెచ్చులు ఊడిన దృశ్యం



మధ్యలో నిలిచిన అదనపు తరగతుల భవనం

పాఠశాల భవనం పూర్తి చేయాలి



మూడు సంవత్సరాలుగా పాఠశాల భవనం మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో కూలిపోయే స్థితిలో ఉన్న భవనంలోనే పాఠాలను బోధిస్తున్నారు. ఎప్పుడు పెచ్చులు ఊడి పడుతుందో తెలియని పరిస్థితి పిల్లలను బడికి పంపాలంటే భయంగా ఉంది. అధి కారులు అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలి.

భూక్య వీరన్న, గ్రామస్తుడు

న్యూస్‌బాక్స్

రిటైర్డ్ ఉద్యోగుల సేవలు భేష్

భద్రాచలం: ప్రభుత్వ ఉద్యోగులుగా అనేక సంవత్సరాలు ప్రజా సేవ చేసి, రిటైర్ అయిన తరువాత కూడా స్వచ్ఛందంగా సేవలు అందించటం అభినందనీయమని పంచాయతీ ఈఓ శ్రీనివాస్‌రావు అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఈఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సేవకు వయస్సుతో పనిలేదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులకు తమ పరంగా సహాయం కావాలంటే చేస్తామన్నారు. సంఘం అధ్యక్షుడు ఎన్. జీవరత్నం మాట్లాడుతూ.. సుమారు వంద మందికి పరీక్షలు నిర్వహించగా, 30 మందికి కంటి ఆపరేషన్‌లు చేయాలని పరీక్షల్లో తేలిందన్నారు. వీరికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మధుసూదనాచారి, అజరయ్య, భూషణ్‌రావు, వెంకన్న, వీర్రాజు, రాజు, సాధుల్లా ఖాన్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

గ్రామసభ చట్టంతో వార్డెన్ వ్యవస్థకు చెక్

భద్రాచలం: ఆశ్రమాల్లో ఉన్న వార్డెన్ వ్యవస్థను గ్రామసభల ద్వారా చెక్ పెట్టవచ్చని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సొందె వీరయ్య అన్నారు. ఐటీడీఏ వద్ద జరుగుతున్న దీక్షలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల స్వయంపాలన హక్కులను హరించే జీఓ నం.54 అక్రమాలకు, అవినీతికి లైసెన్సులా వుందన్నారు. ఏజెన్సీలో రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు వార్డెన్ వ్యవస్థ దోపిడికి వెన్నుదన్నుగా నిలిచారని, అందువల్లే వార్డెన్ వ్యవస్థ యథేచ్ఛగా కొనసాగుతుందన్నారు. దీక్షలో సడియం శివ, కుంజా వినోద్, శీలం అరుణ్, వాగె సాయి కిరణ్, కొర్స ప్రియాంక, దివ్య, విజయకుమారి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

దుమ్ముగూడెం: మండలంలో ప్రధాన రహదారులు మరమ్మతులకు గురై అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ డిమాండ్ చేశారు. మండలంలో లక్ష్మీనగరం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు..మండలంలోని ములకపాడు నుంచి మారాయిగూడెం మీదుగా లక్ష్మీపురం వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు గురై అనేక ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రవాణా శాఖాధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కల్లూరి రవి, కల్లూరి ప్రసాద్, గోపాల్, పద్మ, శ్రీరాములు, వీరస్వామి పాల్గొన్నారు.

గణపతి నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలి

ఏఎస్పీ సునీల్‌దత్



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ, ప్రతినిధులు

భద్రాచలం: వినాయక చవితిని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు లేకుండా పట్టణవాసులంతా సహకరించాలని ఏఎస్పీ సునీల్ దత్ అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని వినాయక ఉత్సవ కమిటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు, మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. అంతకు ముందు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నెహ్రూ మార్కెట్ ఏరియాలో ప్రతిష్టించే గణపతి ఉత్సవాల ఆహ్వాన పోస్టర్‌ను ఏఎస్పీ సునీల్ దత్ చేతులమీదగా ఆవిష్కరింప జేశారు. కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు దేవీ ప్రసాద్, కంభంపాటి సురేష్‌కుమార్, చారుగుళ్ల శ్రీనివాస్, ఆచంటి చినమాధవ్, సాయికిరణ్, వెంకటేశ్వర గుప్త పాల్గొన్నారు.

గిరిజన హక్కుల సాధనకు పోరాటాలు నిర్వహించాలి

చర్ల: గిరిజనుల హక్కులు, సంక్షేమ పథకాల అమలుకు గిరిజనులంతా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ కల్లూరి వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన చర్లలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అడ్డగర్ల తాతా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను ఈ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, గిరిజనులకు పూర్తి స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందడం లేదని, సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలు కావడం లేదన్నారు. గిరిజనులంతా మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈనెల 24న భద్రాచలంలో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలకు జిల్లాలోని నలుమూలల నుంచి గిరిజనులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జీ సాంబశివరావు, నరేష్, రామారావు, గాంధీ, లక్ష్మీనారాయణ, శ్రీను, తిరుపతిరావు, చుక్కయ్య, హర్ష, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

తిప్పాపురం వరకు ఆర్టీసీ బస్సులు నడపాలి



చర్ల: మండలంలోని కలివేరు తోగల నుంచి తిప్పాపురం వరకూ ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజలు ఈ రూట్‌లో ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. చర్ల మండల ప్రజలతో పాటు, సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని పామేడు, యాంపురం, జరుపల్లి, ధర్మారం గ్రామాల ప్రజలకు బస్సును ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణ కష్టాలు తప్పుతాయి. అధికారులు ఈ రూట్లో బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి.

ఎం.సురేష్‌కుమార్, సత్యనారాయణపురం



వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.

నేనే రాజు.. నేనే మంత్రి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

జయ జానకీ నాయకా
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.



సాలిరువాలు..

పర్ణశాల: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతాంగం వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. వ్యవసాయం యాంత్రికరణతో నడుస్తున్న ఈ రోజుల్లో రైతన్నలు సమష్టిగా పొలాల్లో నాగళ్లతో ముమ్మరంగా దమ్ములు చేయడం ఓ ప్రత్యేకం. దుమ్ముగూడెం మండలంలోని ముల్కనాపల్లి గ్రామ సమీపంలో కనిపించిన ఈ దృశ్యాన్ని 'సాక్షి' కెమెరాతో బంధించింది.

డిమాండ్ల సాధనకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె



ఎస్‌బీఐ ఎదుట నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

భద్రాచలం: పట్టణంలో మంగళవారం ఎస్‌బీఐ శాఖకు చెందిన బ్యాంకులు మూత పడ్డాయి. బ్యాంకుల్లో ప్రైవేటు పెట్టుబడులు, ఇతర శాఖపరమైన సమస్యలపై బ్యాంకు ఉద్యోగులు ఒక్క రోజు సమ్మెకు దిగారు. భద్రాచలం పట్టణంలోని ఎస్‌బీఐ శాఖ పరిధిలో గల బ్రాంచిలన్నీ మూసివేశారు. ఆయా బ్రాంచిల పరిధిలో గల ఉద్యోగులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సమ్మెకు దిగటంతో పాటు, కొద్ది సేపు బ్యాంకుల ఎదుట నిరసన చేపట్టారు. ఇదిలా ఉండగా ఎస్‌బీఐ శాఖ ఉద్యోగుల మెరుపు సమ్మెతో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఉద్యోగులు బంద్ చేస్తున్నారనే విషయం తెలియక అనేక మంది ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వచ్చి తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. ఎప్పుడూ రద్దీగా ఉండే పట్టణంలోని బ్యాంకు స్ట్రీట్ మంగళవారం జనం లేక బోసి పోయినట్లుగా కనిపించింది. ఇదిలా ఉండగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించారు. సీఐటీయూ భద్రాచలం పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌బీఐ బ్రాచ్ వద్దకు వెళ్లి ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎజే.రమేష్ మాట్లాడారు. దేశంలో ప్రభుత్వ బ్యాంకులన్నిటిని బహుళజాతి కంపెనీలకు అప్పగించే కుట్రలో భాగంగా ప్రజానీకానికి వ్యతిరేకమైన ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయన్నారు. దీనిపై అన్నివర్గాల వారు ఆందోళనలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మాచారి, ఎంబీ నర్సారెడ్డి, వెంకటరామారావు, గడ్డం స్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ భూక్యా శ్వేత

భద్రాచలం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, పిల్లలకు తగిన పౌష్టికాహారం అందించాలని భద్రాచలం మేజర్ పంచాయతీ సర్పంచ్ భూక్యా శ్వేత అన్నారు. 'సాక్షి'దినపత్రికలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై మంగళవారం ప్రత్యేక కథనాలు వచ్చిన నేపథ్యంలో పట్టణంలో గల పలు కేంద్రాలను సర్పంచ్ శ్వేత పరిశీలించారు. కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అక్కడి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని అర్హులైన వారికి అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు భద్రమ్మ, ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

భద్రాచలం: భద్రాచలం రోటరీ, లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వరంలో వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మంగళవారం పట్టణంలోని టూరిజం హోటల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో రోటరీ, లయన్స్ బాధ్యులు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, మాధవరెడ్డి, రఫీ, రమణ, కమిటీ సహాయ కార్యదర్శి పలివెల రవికుమార్, సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే ప్రతిష్టించాలని కోరారు. వినాయక చవితి వరకూ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు.

ఆశ కార్యకర్తలకు మలేరియా కిట్లు అందజేత

చర్ల: మండల ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలోని ఆశ కార్యకర్తలకు మంగళవారం మలేరియా కిట్లను అందజేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు తోటమళ్ల హరిత, మేజర్ పంచాయతీ సర్పంచ్ పున్నం జ్యోతిర్మయి చేతుల మీదుగా ఆరు ఆరోగ్య ఉప కేంద్రాలలో 45 మంది ఆశ కార్యకర్తలకు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జానకిరాం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో మలేరియా వ్యాధిని తొలిదశలోనే గుర్తించేందుకు ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామాలలో జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే ఆశ కార్యకర్తలను సంప్రదిస్తే అక్కడికక్కడే మలేరియా నిర్ధారణ చేసి మందులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలం: పట్టణంలోని భూపతిరావు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సర్పంచ్ భూక్యా శ్వేతకు వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో డ్రెయినేజీలు, రహదారులను, తాగునీటి పైపులైన్‌లను ఏర్పాటు చేయాలని ఆ పార్టీ నాయకుడు నర్సారెడ్డి కోరారు. కార్యక్రమంలో బండారు శరత్ బాబు, లక్ష్మి, గంగ, సత్యవతి, జ్యోతి, రమాదేవి, బేగం, అరుణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో అన్నమాచార్య సంకీర్తనలు

దుమ్ముగూడెం: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ పరిషత్ దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయంలో మంగళవారం అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. ధార్మిక కార్యక్రమాలలో భాగంగా దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళా బృందంచే అన్నమాచార్య సంకీర్తనలో పాటు హరికథా కాలక్షేపం కావించారు. కార్యక్రమంలో మండల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం సమన్వయ కర్త పిలకా నాగేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మజ్జి త్రినాథరెడ్డి, కర్రి రవీందర్‌కుమార్(బుజ్జి), ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

భద్రాచలం: పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సీపీఐ అనుబంధ డీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ బందెల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ డివిజన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందటం లేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక ఆశలు పెట్టినప్పటికీ, వాటిని ఆచరణలో మాత్రం చూపించలేదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలకు సన్నద్ధం కావాలన్నారు.

పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం

దుమ్ముగూడెం: మండలంలో మహాదేవపురంలో పిడుగుపాటుకు ఒక ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు...గాలి దుమారం, ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తున్న సమయంలో మహదేవపురం గ్రామానికి చెందిన నూపా సీతమ్మ అనే మహిళ నివసిస్తున్న ఇంటిపై ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఇళ్లు, ఇంట్లోని వస్తు సామాగ్రి కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.50 వేల ఆస్థి నష్టం వాటిల్లింది. సంఘటన వివరాలు తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది పంచనామా నిర్వహించారు.

ఆరో రోజు తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం

దుమ్ముగూడెం: మండలంలో దుమ్ముగూడెం, నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని వివిధ పాఠశాలలో వైద్య బృందం మంగళవారం విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యులు రవితేజారెడ్డి, రవికిశోర్, రవీంద్ర నాయక్‌లు మాట్లాడారు. తట్టు ప్రాణాంతకం కావడంతో చిన్నారులకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రభుత్వం రుబెల్లా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేయించి సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధర్మారం పాఠశాల హెచ్‌ఎం తోటమల్ల సురేష్‌బాబు, గ్రామస్తులు కామరాజు, వెంకటేష్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్‌రావు
అంశం : భద్రాద్రి అభివృద్ధి
పంచాయతీ కార్యదర్శి



ప్రశ్న: పంచాయతీ అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలేమిటి.?

జవాబు: భద్రాచలం పంచాయతీ అభివృద్ధికి పాలక మండలి ఆమోదంతో కార్యాచరణ సిద్ధం చేశాం. అందుబాటులో ఉన్న నిధులతో కాలనీల్లో రహదారులు, డ్రెయినేజీల నిర్మాణం కోసమని ప్రణాళికలు తయారు చేశాం.

ప్రశ్న: ఇంటిపన్నుల వసూళ్లపై ముందుకెలా వెళ్తున్నారు.?

జవాబు: పంచాయతీకి ఇంటిపన్నుల ద్వారా వచ్చే ఆదాయమే ప్రధాన వనరు. అందుకోసమని వీటి వసూలుకు తగిన దృష్టి సారించాము. గత ఏడాది 72 శాతం మేర ఇంటిపన్నులు వసూలయ్యాయి. ఈ సారి వంద శాతం వసూల లక్ష్యంతో ముందుకెళ్తున్నాము.

ప్రశ్న: కొత్తగా ఇంటిపన్నులు వేస్తున్నారా.?

జవాబు: ఎన్నో ఏళ్లుగా ఇక్కడ ఉంటున్న వారికి ఇంటిపన్నులు లేవు. ఈ కారణంగా అభివృద్ధికి నిధుల కొరత ఉంది. ఇంటి యజమానుల నుంచి దీనిపై డిమాండ్ ఉంది. జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత దీనిపై ప్రత్యేక శ్రద్ధతో కలెక్టర్ రాజీవ్ సూచనలతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాం. సేవా పన్ను పేరుతో కొత్త ఇళ్లకు పన్నులు వేస్తున్నాం.

ప్రశ్న: కొత్త ఇళ్ల నుంచి ఇప్పటి వరకూ పన్నుల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది.?

జవాబు: భద్రాచలం పట్టణంలో 2150 ఇండ్లకు ఇప్పటికే రూ.45 లక్షలు వసూలయ్యాయి.

- భద్రాచలం



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో.. వాల్‌పోస్టర్లు విడుదల



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పినపాక: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో.. మంగళవారం పినపాక ఎంఈఓ వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దుకు మద్దతుగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవుదినంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాంచందర్, కిరణ్, భిక్షం, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, రాంబాబు, భాస్కర్, సమ్మయ్య, రంగారావు, గిరిబాబు పాల్గొన్నారు.



పినపాకలో ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

మణుగూరులో..

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మణుగూరు ఎంఈఓ డోలి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి.లక్ష్మీనారాయణ, ఎం.భద్రు, బి.రవికుమార్, బి.శంకర్, కోటేశ్వరరావు, డి.రామారావు, ఇంద్రసేనారెడ్డి, బి.కర్ణ, బి.బాలరాజు, ఎస్.నర్సింహారావు, బి.పద్మ, ఇ.కలైనాదేవి, జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

గుండాల:

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుమ్మడి సమ్మయ్య, టీఎస్‌సీపీఎస్ఈ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం కాచనపల్లి ఆశ్రమ పాఠశాలలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మాట్లాడుతూ.. నూతన సీపీఎస్ విధానంతో వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల భద్రత ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ పోరాట కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించాలని, జిల్లా కేంద్రాల్లో జరుగు ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు సరియా, సత్తులాల్, దేవీలాల్, బాలు, రాజు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతు



తపాలా సేవకుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

అశ్వాపురం: మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలోని పోస్టాఫీస్ ఎదుట గ్రామీణ తపాలా సేవకుల నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. తెలంగాణ మాదిగ జేఏసీ, మాల మహానాడు సంఘం నాయకులు ధర్నా శిబిరాన్ని సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు. వీరిలో టీఎం జేఏసీ జిల్లా నాయకుడు గద్దల నాగేశ్వరరావు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాలువ సంసోన్, సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



కిట్లు పంపిణీ చేస్తున్న ఆళ్లపల్లి సర్పంచ్

ఆళ్లపల్లి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగులకు ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉండాలని ఆళ్లపల్లి వైద్యాధికారి నాగమణి అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం 'ఆశ'లకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, మలేరియా కిట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ... గ్రామాల్లో జ్వరపీడితులను గుర్తించి, వైద్యం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వైద్యశాలకు తరలించాలని చెప్పారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మణుగూరు డిపో ఎదుట సామూహిక దీక్షలు చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

మణుగూరురూరల్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మణుగూరు డిపో ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి జీఎస్ నారాయణ దీక్షలను ప్రారంభించి ప్రసంగించారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన పేస్కేల్ వెంటనే అమలు చేయాలన్నారు. సకల జనుల సమ్మెకాలానికి వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కేఆర్ ప్రసాద్, కె.బాబురావు, ఎస్.రాంబాబు, పవన్, మధు, కేఎస్.కుమార్, సముద్రాల శ్రీనులతోపాటు 15మంది దీక్షల్లో పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలు మానుకోవాలి

మణుగూరుటౌన్: రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాలు మానుకోవాలని ఆదివాసీ సేన నియోజకరవ్గ కన్వీనర్, కో–కన్వీనర్లు జ్యోతిబసు, కుంజా గోహికర్‌లు అన్నారు.

మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. స్వార్థ రాజకీయాల కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ.. ఆదివాసీలను బలిచేస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో కొర్సా ఆనంద్, రవి, గౌతంరాజ్, శ్రీను, శివ, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలి

డీఎస్పీ అశోక్‌కుమార్



మాట్లాడుతున్న డీఎస్పీ అశోక్‌కుమార్

మణుగూరు: వినాయక చవితి సందర్భంగా ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలని మణుగూరు డీఎస్పీ అశోక్‌కమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ... ఉత్సవ కమిటీల వివరాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద ఉండే వలంటీర్ పేరు, ఫోన్ నంబర్‌ను కూడా పోలీసులకు తెలపాలన్నారు. మైక్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. విద్యుత్ సరఫరాకు అనుముతులు పొందాలని చెప్పారు. ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, కార్యక్రమాలు, పాటలు పెట్టవద్దని, కేవలం భక్తి పాటలు మాత్రమే పెట్టాలన్నారు. ఊరేగింపు సమయంలో మద్యం దుకాణాలు బంద్ చేయిస్తామని, ఎలాంటి ఘర్షణ చర్యలకు పాల్పడినా వెంటనే కేసులు నమోదు చేస్తామన్నారు. సీఐ మొగిలి, ఎస్ఐ నరహరి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి...



కరకగూడెం మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో వీధులన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డు ఏర్పాటుకు కృషి చేయాలి.

– సముద్రాల మస్తాన్, కరకగూడెం

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి...



మాఊరిలో పలుచోట్ల వీధిలైట్లు లేకపోవడం వలన రాత్రివేళల్లో స్థానికులు బయటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.

– కొంపెల్లి విజయ్, కరకగూడెం

12



మన పినపాక

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం I ఆగస్టు I 23 I 2017

వెండితెర



జయ జానకి నాయక : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం), శివం (సారపాక) బూర్గంపాడు, ఫిదా: సీతారామ థియేటర్

కాలం మారిపోయింది...



సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న గొర్రెల కాపరి రామయ్య

బూర్గంపాడు: కాలం అత్యంత వేగంగా మారుతోంది. అందులో సెల్‌ఫోన్ వాడకం, మొదటి వరుసలో ఉంటుంది. చిన్నాపెద్దా, వయోబేధం లేదు. ఆస్తి, అంతస్తు అంతకంటే అవసరం లేదు. నమ్మలేకున్నారా...! పక్క ఫోటో చూడండి. ఇది నకిరిపేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రామయ్య సెల్‌ఫోన్‌లో మాట్లాడు తున్న దృశ్యం. తనతోటి గొర్రెల కాపరికి ఫోన్ చేసి ఎక్కడున్నావని అడుగుతున్నాడు. మంగళవారం నకిరిపేట వద్ద సాక్షి కెమెరా ఈ దృశ్యాన్ని బంధించింది.

Zone Guide

దరఖాస్తుల ఆహ్వానం

మణుగూరుటౌన్: ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 2017–18 సంవత్సరానికి ఎస్టీ అభ్యర్థులు రుణాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.నర సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15 చివరి తేది అని తెలిపారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బూర్గంపాడు: స్థానిక తహసీల్‌లో బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఓ ప్రకటనలో లబ్ధిదారు లు సకాలంలో హాజరై చెక్కులను తీసుకోవాలని సూచించారు.

టీమాస్ ఫోరం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

మణుగూరుటౌన్: ఆగస్టు 26న జరిగే టీమాస్ ఫోరం జిల్లా మహాసభలను జయప్రదం చేయా లని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బండి రాజేష్ కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళ వారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల అడ్డా మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వున్న 93 శాతం ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హామీల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక పని చేస్తుందన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

మణుగూరుటౌన్: మండల పరిధిలోని 100పడ కల ఆస్పత్రికి తక్షణమే సిబ్బందిని నియమిం చాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళ వారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుతల రామారావు మాట్లాడుతూ.. గత నెల 24న మంత్రులచే ఆస్పత్రిని ప్రారంభించారే తప్ప, నేటి వరకు ఎటువంటి సిబ్బందిని గాని, పరిక రాలను మంజూరు చేయకపోవడం దారుణమ న్నారు. వైద్యం స్థానికులు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు.

శాకాహారం అమృతాహారం



పట్టణంలో శాకాహారుల ర్యాలీ

మణుగూరు: పట్టణంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వ ర్యంలో మంగళవారం శాకాహార ర్యాలీ నిర్వహించారు. నిర్వాహకు లు మాట్లాడుతూ.. శాకాహారం అమృతాహారమని ప్రతిఒక్కరూ శాకాహారులుగా మారాలని పిలుపునిచ్చారు. మాంసాహారం మూలంగా 160రకాల రోగాల బారిన పడే ప్రమాదముందన్నారు. శాకాహారులుగా మారడంతోపాటు ప్రతిఒక్కరు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మణుగూరు పిర మిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు కొత్త సత్యనారాయణ, బండా రుపల్లి రమాదేవి, రాధాకృష్ణ, ఉమామహేశ్వరరావు, స్నేహలత, శ్రీలత, శ్రీనివాస్, ప్రశాంత్, ఎ.శ్రీనివాస్, స్రవంతి, రామారావు, హనుమంతరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు



దాడులు నిర్వహిస్తున్న మహిళలు

మణుగూరుటౌన్: మల్లంపహాడ్ చెరువు వద్ద సారా స్థావరాలపై అక్షర మహిళా మండలి సభ్యులు మంగళవారం దాడులు నిర్వ హించారు. 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గ్రామంలో ఎవరూ సారా తయారుచేయవద్దన్నారు. మహిళామండలి సభ్యులు ఎట్టి భద్రమ్మ, రమణ తదితర మహిళ లు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ వితరణ

మణుగూరుటౌన్: చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మంగళ వారం కూనవరం మద్దులగూడెం అంగన్‌వాడీ స్కూల్‌లో లయన్స్ క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ వారు ఒక్కో పాఠశాలకు ఆరు కుర్చీలు అందజేశారు. ఈ సంద ర్భంగా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పీయూ మోహనన్‌చారి మాట్లా డుతూ.. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

ఓసీలో ప్రమాదం

మణుగూరు: మణుగూరు ఓపెన్‌కాస్ట్‌లో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. పాతయగ్గడి గూడెం గ్రామానికి చెందిన ఎస్.నర్సయ్య మణుగూరు ఓసీ సమీపం లో సంచరిస్తుండగా.. సింగరేణి సంస్థ అదేసమయంలో ఓసీలో బొగ్గు ఉత్పత్తిలో భాగంగా బ్లాస్టింగ్ చేస్తుండడంతో భారీ పెళ్లలకు బొగ్గుపెళ్లలు నర్సయ్య మీద పడ్డాయి. తలకు తీవ్ర గాయమైంది. గమనించిన స్థానిక సింగరేణి అధికారులు వెంటనే బాధితున్ని ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసంకొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని దీక్ష



దీక్ష చేస్తున్న బీజేపీ నేతలు

మణుగూరు రూరల్: సమితిసిం గారంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి కూన వరం రైల్వేగేట్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్షలు చేప ట్టారు. ఈ దీక్షలను బీజేపీ జిల్లా నాయకుడు జంపన సీతారామరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పున్నం భిక్షపతి ప్రారం భించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకుడు భుక్యా తారాప్రసాద్, జిల్లా నాయకుడు గడ్డం రాము, పాన కాల రావు, రామకృష్ణంరాజు , మధుసూదన్, నాగమణి, లక్ష్మి, వెంకటేశ్వర్లు, బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: వినాయకచవితి ఉత్సవాలు

పి.సంతోష్, ఎస్ఐ, అశ్వాపురం



ప్రశ్న: వినాయకచవితికి మండపా లకు అనుమతులు తీసుకోవాలా?

జవాబు: వినాయక చవితి ఉత్స వాలు జరుపుకోవాలంటే పోలీస్‌స్టే షన్‌లో గ్రామం, స్థలం పూర్తి వివ రాలతో సమాచారం అందించి అనుమతులు తీసు కోవాలి. మైక్ పర్మిషన్‌కు డీఎస్పీ ద్వారా అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న:డీజేకు అనుమతులు ఉన్నాయా?

జవాబు: డీజేకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేవు. నిర్వాహకులు అపోహలు నమ్మి డీజేలకు అడ్వాన్స్‌లు చెల్లించి నష్టపోవద్దు. డీజేలు పెడితే కఠిన చర్యలు తీసు కుంటాం.

ప్రశ్న:నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు?

జవాబు:వినాయక నిమజ్జనం గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. చెరువులు, గోదావరి వద్దకు పిల్లలు, ఈత రాని వారిని రానివ్వొద్దు. నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిర్వాహకులపై చర్యలు తీసు కుంటాం.

ప్రశ్న:గణేష్ ఉత్సవ కమిటీలకు మీరు ఇచ్చే సలహాలు?

జవాబు: వినాయక మండపాలు బందోబస్తుగా ఏర్పాటు చేయాలి. ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు మండపాల వద్ద ఇన్‌చార్జ్‌లు, బాధ్యులు తప్పనిసరిగా ఉండాలి. వినాయకుని నిమజ్జం ఎప్పుడు చేస్తారో పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

– అశ్వాపురం

వ్యక్తి మృతి

బూర్గంపాడు: రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న వ్యక్తి కిందపడి మృతి చెందిన ఘటన మండల కేంద్రం బూర్గంపాడులో మంగళవారం చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కాంపాటి రాము(40) మంగళవారం ఉదయం కూరగాయల కోసం వస్తున్న క్రమంలో కళ్లు తిరిగి సీసీ రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. మృతుని భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఉదయ్‌కి రణ్ శవపంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు

అశ్వాపురం: నాబార్డు ఆర్థిక సహాయంతో చెస్డెడ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గారం తండాలో రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు 150 బస్తాల వర్మీకంపోస్టు, వేపపిండిని పంపిణీ చేశారు. ఈ సదస్సులో రైతులకు సేంద్రియ ఎరువులు తయారీ, వీటితో కూరగాయలు, పత్తి సాగుపై అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ ఎన్ఎస్‌వీ.ప్ర సాదరావు మాట్లాడుతూ.. నాబార్డు ఆర్థిక సహాయంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రైతులతో సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు, పత్తి, శ్రీవరి సాగు చేయిస్తున్నట్లు చెప్పారు. సదస్సు లో వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు ఊకె రామయ్య, కోలా లక్ష్మణ్‌రావు, కొండుమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రైతులకు వేపపిండి పంపిణీ చేస్తున్న దృశ్యం

హలో సాక్షి..

ఇల్లెందు	9705348031
ఇల్లెందు అర్బన్	9848914357
ఇల్లెందు రూరల్	9848834400
టేకులపల్లి	9849246913
కామేపల్లి	9705444250

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
మన ఇల్లెందు
బుధవారం | ఆగస్టు | 23 | 2017





టేకులపల్లి మండలం తొమ్మిదోమైలు తండాలోని అంతర్గత రోడ్డు ఇలా బురదమయంగా మారింది. నడవడం కూడా కష్టంగా ఉంది.

పంపినవారు: సపావల్ హరి,
తొమ్మిదోమైలు తండా, టేకులపల్లి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

పట్టపగలు.. వెలుగులు!

పట్టించుకోరెందుకో... అధికారులు..?!









ఇవి ఇలా రేయింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి

విద్యుత్తు ఎంత విలువైనదో తెలుసా?
దానిని వృథా చేస్తే ఎంత నష్టమో తెలుసా?
'ఇవేమి చెత్త ప్రశ్నలు..
ఈమాత్రం మాకు తెలీదా..?'
అని విసుక్కోకండి..!
ఈ ప్రశ్నలు.. సామాన్య విద్యుత్ వినియోగదారులైన మిమ్మల్ని అడుగుతున్నవి కాదు..!
మరెవరిని..?
విద్యుత్ శాఖాధికారులను..!!
అడుగుతున్నదెవరు..?
ఇల్లెందులోని బస్తీల వాసులు...!!!







ఇవి రాత్రుల్లు వెలగడం లేదు.. వీధులన్నీ చీకట్లోనే...

ఇల్లెందుఅర్బన్:

"విద్యుత్తును పొదుపు చేయాలంటూ జనాలకు సుద్దులు చెప్పడం కాదు. దానిని ఆచరించి చూపాలి. మా ఏరియాలోని కొన్ని లైట్లు రేయింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి. మరికొన్నేమో రాత్రి వేళ కూడా వెలగడం లేదు. విద్యుత్ శాఖాధికారులకు ఇది కనిపించడం లేదా? పత్రికల్లో ఫొటోలు సహా వార్తలొస్తున్నా కూడా తెలియడం లేదా? ఇలా ఎంత విద్యుత్తును, ఎన్నాళ్లపాటు వృథా చేస్తారు? ఉద్యోగరీత్యా కాకపోయినా.. సామాజిక బాధ్యతగానైనా స్పందించాలి కదా!'' అని తీవ్ర ఆవేదనతో, ఆగ్రహావేశంతో ప్రశ్నిస్తున్నారు ఇల్లెందులోని కుమ్మరబస్తీ, శేషగిరిబస్తీ, 21 పిట్ ఏరియా వాసులు. ఇక్కడ కొన్ని రోజులుగా దాదాపు 15 వీధి దీపాలు రేయింబవళ్లు వెలుగుతున్నాయి. ఆన్-ఆఫ్ స్విచ్‌లు పనిచేయకపోవడంతో ఇవి ఇలా రేయింపగళ్లు వెలుగుతున్న విషయాన్ని 'సాక్షి' వెలుగులోకి తెచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదు.

ఇక్కడ వృథా... అక్కడ వ్యథ

కుమ్మరబస్తీ, 21 పిట్ ఏరియా రేషన్ షాపు సమీపంలో, శేషగిరి బస్తీలో కొన్ని వీధి దీపాలు నిరంతరరాయంగా వెలుగుతుంటే.. మరికొన్నేమో రాత్రి వేళ కూడా వెలగడం లేదు. కొన్నిచోట్ల విద్యుత్ వృథా అవుతోంది. మరికొన్నిచోట్ల విద్యుత్ వెలుగులు లేకపోవడంతో జనం వ్యథతో ఉన్నారు. అసలే ఇది వర్షాకాలం. వీధులు గుంతలమయం.. బురదమయం. ఎటు నుంచి ఏ తేలు వస్తుందో, ఏ పాము వస్తుందో తెలీదు. అందుకే వీధి లైట్లు వెలుగుల్లేని చోట.. రాత్రి వేళ చిమ్మ చీకట్లో బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. వారు ఇలా ప్రశ్నిస్తున్నారు... "ఈ వృథాను, మా వ్యథను అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పత్రికలో సోమవారం రోజున వార్త వచ్చింది. ఉలుకూ..పలుకూ లేదు. కదలిక లేదు. ఇంత నిర్లక్ష్యమా? ఇంత బాధ్యతారాహిత్యమా?''.

న్యూస్‌బాక్స్

కేఓసీని సందర్శించిన ఐటీసీ ఉపాధ్యక్షుడు



కేఓసీ పిట్1 వ్యూ పాయింట్ వద్ద పనులు పరిశీలిస్తున్న ప్రభాకర్‌రావు

టేకులపల్లి: కోయగూడెం ఓపెన్‌కాస్ట్(కేఓసీ) పిట్1ను భద్రాచలం ఐటీసీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రావు మంగళవారం సందర్శించారు. ఇల్లెందు జీఎం లక్ష్మీనారాయణతో కలిసి కేఓసీ పిట్1 పూర్తి వివరాలు తెలుసుకున్నారు. కేఓసీ పిట్1లో ఉత్పత్తయ్యే జి13 గ్రేడ్ 4.6లక్షల టన్నుల బొగ్గు సరఫరాపై చర్చించారు. సెప్టెంబర్ నుంచి ఐటీసీకి బొగ్గు సరఫరా చేయాలని కోరారు. అనంతరం, కేఓసీలోని పిట్1ను వ్యూ పాయింట్ నుంచి తిలకించారు. ఐటీసీ ఆపరేషన్ మేనేజర్ నరసింగరావు, చీఫ్ ఇంజనీర్ గోయల్, కేఓసీ పీఓ వేణుగోపాల్, మేనేజర్ కృష్ణయ్య, డిప్యూటీ జీఎం క్వాలిటీ నజీర్ భాషా పాల్గొన్నారు.

హమాలీలకు సమగ్ర చట్టం చేయాలి



వినతిపత్రమిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: హమాలీలకు సమగ్ర చట్టం చేయాలన్న డిమాండుతో హమాలీ అండ్ మిల్లర్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రమిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్, అధ్యక్షుడు లింగయ్య, నాయకులు రాసు ద్దీన్, మంచా, జానీమియా, సూర్య, రాంమూర్తి, లింగయ్య పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

శాంతి కమిటీ సమావేశంలో ఇల్లెందు డీఎస్పీ ప్రకాశరావు



ఇల్లెందు: మాట్లాడుతున్న డీఎస్పీ ప్రకాశరావు



హాజరైన శాంతి కమిటీ సభ్యులు



టేకులపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న సీఐ దోమల రమేష్

ఇల్లెందు: "హిందువులు జరుపుకునే విఘ్నేశ్వర పూజ పవిత్రమైనది. ఆ పూజలను పవిత్రంగానే చేయాలి. అపవిత్రం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం'' అని ఇల్లెందు డీఎస్పీ జి.ప్రకాశరావు చెప్పారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక నవరాత్రోత్సవాలకు సంబంధించని సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

- రోడ్లు ఆక్రమించొద్దు. ఎవరికీ ఇబ్బంది కలిగించొద్దు.
- మండపాల ఏర్పాటుకు విద్యుత్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, పీఆర్, గ్రామ పంచాయతీల అనుమతి పత్రాలు తీసుకోవాలి.
- మైక్ అనుమతి తప్పనిసరి. డీజే సౌండ్ సిస్టం నిషిద్ధం.
- మండపం వద్ద అగ్నిమాపక నిబంధనలు తప్పక పాటించాలి. రాత్రుల్లో ఇద్దరికి తగ్గకుండా మండపంలో నిద్రించాలి.
- ఇష్టారాజ్యంగా చెరువుల్లో నిమజ్జనం చేయొద్దు. నిమజ్జనం రోజున ఎవరి విగ్రహాలను వారే భద్రాచలం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి.
- నిమజ్జనం రోజున విగ్రహాల ముందు మద్యం మత్తులో డ్యాన్స్ చేయొద్దు. రంగులు చల్లుకోవద్దు.
- ఈ సమావేశంలో సీఐ డి.వేణుచందర్, ఎస్‌ఐ సతీష్, శాంతి కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సామరస్యంగా జరుపుకోవాలి

టేకులపల్లి: వినాయక చవితి వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని టేకులపల్లి సీఐ దోమల రమేష్ కోరారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ ఒడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి నిర్వాహకులు, ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ.. డీఎస్పీ అనుమతితోనే మంటపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంటపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, సింగిల్ స్పీకర్ బాక్స్ మాత్రమే వాడాలని, డీజేలు వాడొద్దని, ఉదయం ఆరు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు మాత్రమే నిర్వహించాలని, మంటపం వద్ద ఒకరు తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించవద్దని, అసభ్య నృత్యాలు చేయొద్దని చెప్పారు. వీటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, కోయగూడెం సర్పంచ్ పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

12

మన ఇల్లెందు

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం । ఆగస్టు । 23 । 2017



వెండితెర



తెలుగు

నేనే రాజు నేనే మంత్రి : శ్రీ సీతారామ 70 ఎం. ఎం. ఏ/సి (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

లై : కళాంజలి 70ఎం.ఎం. ఏ/సి (ఇల్లెందు 98850 61620) 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానిక నాయక: లలిత్ కళామందిర్ 70 ఎంఎం. (ఇల్లెందు) 11.00, 2.00, 6.00. 9.00.

కూలుతుందేమో..!



ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా 24 కాలనీ సింగరేణి కార్మిక వాడల్లో క్వార్టర్లపై ఈ చెట్టు ఇలా ఒరిగింది. ఎప్పుడు కూలి పడుతుందేమోనని అక్కడి క్వార్టర్లలోని కార్మికులు, వారి కుటుంబీకులు భయపడుతున్నారు. ఈ చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.

గిరిజన చట్టాలను కాలరాస్తున్న పాలకులు

టేకులపల్లి: గిరిజన చట్టాలను పాలకులు కాలరాస్తున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆరోపించారు. మంగళవారం ఇక్కడ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దిలీప్‌సింగ్ భూరియా కమిషన్ ప్రకారం గిరిజనుల భూములు అన్యాక్రాంతంగా కాకుండా, సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడేందుకు చేసిన ఏజెన్సీ చట్టాలను పాలకులు, అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖాధికారుల నిర్లక్ష్యంతో గిరిజనులు హక్కులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు మోహన్, బానోతు శ్రీనివాస్ నాయక్, భీమా నాయక్, భూక్యా నరేందర్, బాలాజీ నాయక్, నవీన్ నాయక్ పాల్గొన్నారు.

‘టీఆర్‌ఎస్ సర్కారుకు త్వరలోనే గుణపాఠం’

టేకులపల్లి: ఎన్నికల నాటి నుంచి అధికారంలోకి వచ్చిన నేటి వరకు అబద్ధాలతోనే కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బానోతు సాములు నాయక్ విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలన్నీ టీఆర్‌ఎస్ పాలకులు తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. దళితులకు మూడు ఎకరాల భూమి, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికొక ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, పోడు పట్టాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇల్లెందు నియోజకవర్గాన్ని 450 కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను అనర్హులకే ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయన్నారు. మోసపూరిత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ సమావేశంలో నాయకులు భూక్యా దళ్‌సింగ్‌నాయక్, రెడ్యా నాయక్, సాయి,నవీన్, రవికాంత్, శంకర్, సర్పంచ్ వీసం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు సత్యవతి, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బండ్ల రజిని, మండల అధ్యక్షురాలు ఆకారపు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కేటీసీ సర్వేయర్‌కు సన్మానం



టేకులపల్లి: కొత్తగూడెం ఏరియా జీకేటీసీకి బదిలీపై వెళుతున్న కోయగూడెం ఓపెన్‌కాస్(కేటీసీ) సర్వేయర్ దార వెంకటేశ్వర్లును మంగళవారం ఇక్కడ కేటీసీ పీఓ కాకురు వేణుగోపాల్ సన్మానించారు. పీఓ చాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ వి.కృష్ణయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

టేకులపల్లి: టేకులపల్లి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్యసమావేశం ఎంపీపీ భూక్య లక్ష్మీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారుల సమయపాలన, గ్రామాల్లో పనితీరుపై ఎంపీపీ, జెడ్పీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, బోడు, లచ్చగూడెం, బేతంపూడి గ్రామాల్లో నూతనంగా పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలని, మండలంలోని పాఠశాలల్లో ఉన్న పాత భవనాలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కూల్చివేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ ఏఈ, ఐటీడీఏ ఏఈ, ఉద్యానశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఎంపీపీ భూక్యా లక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తిరునగరి మురళి, దండ్యాల రామారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

1న సామూహిక సెలవు

ఇల్లెందు: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేసి, పాత పద్ధతిని కొనసాగించాలన్న డిమాండుతో సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కార్యక్రమం ఉంటుందని ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్సం అంజయ్య తెలిపారు. మంగళవారం ఇల్లెందులో ఏటీఎఫ్ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి చాపల రమేష్‌బాబు, నాయకులు పూనెం బాలరాజు, మోహన్‌రావు, పాయం రమేష్, ఈసాల రాంబాబు, కుంజ శిరీష, కోరం రామకృష్ణ, కృష్ణార్జున్‌రావు, అరెం రవికుమార్, తోలెం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ గోదామును సందర్శించిన జీఎం

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని భారత్ గ్యాస్ గోదాంను మంగళవారం ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఏజెంటు వెంకటేశ్వర్లు సందర్శించారు. గోదాం ఏర్పాటుకు కావాల్సిన అనుమతి పత్రాలను పరిశీలించారు. అనంతరం ఎక్స్‌ప్లోజివ్ విభాగంకు సంబంధించిన అధికారులతో గ్యాస్ గోదాం అనుమతి అంశంపై వారు చర్చించారు.

లోకల్ వాయిస్

గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలి



కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా నుంచి ఇల్లెందుకు వచ్చి భారత్ గ్యాస్ ఏజెన్సీ సిలిండర్ తీసుకువెళ్లాలంటే కష్టంగా ఉంది. భాగ్యనగర్ తండాలో సుమారు 10 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. గతంలో సిలిండర్లను సరఫరా చేశారు. ఎందుకోగాని ఆ తరువాత ఆపేశారు. మేము ఆటోలో వెళ్లి తీసుకొచ్చేందుకు కనీసంగా 100 రూపాయలు ఖర్చవుతోంది. ఆ రోజంతా ఇతరత్రా పనులు చేసుకునేందుకు వీలవడం లేదు. దీనిపై ఏజెన్సీ నిర్వాహకులు స్పందించాలి. గతంలోలాగానే మాకు సిలిండర్లను పంపాలని కోరుతున్నాం.

– సురేష్,
భాగ్యనగర్‌తండా,
కారేపల్లి మండలం

ప్రమాదం జరిగితే.. ఎవరిది బాధ్యత..?

టేకులపల్లి:



మండలంలోని ముత్యాలంపాడు పంచాయతీ కొత్తతండా ప్రాథమిక పాఠశాల ముందు ప్రమాదభరితంగా గుంట ఏర్పడింది. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా సంబంధిత బాధ్యులు పైపుల కోసం తవ్వకాలు జరిపారు. పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. స్కూల్ పిల్లలు వచ్చేటప్పుడు, వెళ్లే టప్పుడు ఈ మార్గం నుంచే రావాల్సి ఉంది. అదుపు తప్పితే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే పలువురు చిన్నారులు అదుపుతప్పి గుంటలో పడబోయారు. ప్రమాదభరితంగా గుంట ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి గుంటను పూడ్చి వేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

టేకులపల్లి: ప్రమాదకరమైన తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు ఉద్దేశించిన ఎంఆర్ టీకా కార్యక్రమం మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టీకాలు వేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం బేతంపూడి పంచాయతీ కోటల్ల లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య సిబ్బంది టీకా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ రాంబాయి, ఉమేష్, హెచ్ఎం ఈసాల రాంబాబు, టీచర్ పాండురాజు పాల్గొన్నారు.

వర్షమొస్తే జలజల..

ఇల్లెందురూరల్: శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని సుదిమళ్లలోని గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలోని ప్రిన్సిపాల్ గది స్లాబ్ కురుస్తున్నది. ప్రిన్సిపాల్ రూంలో కూర్చోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారు.

సుభాష్‌నగర్ జిల్లా ఉన్నత పాఠశాలలో ఉదయం నుంచి కురుస్తున్న వర్షం వల్ల విద్యార్థులు మంచినీరు త్రాగే ట్యాంక్ వద్ద వరదనీరు చేరటంతో చెరువును తలపిస్తున్నాయి. దీనితో విద్యార్థులకు మంచినీరు తాగడానికి ఇబ్బందులు తలెత్తాయి. ఈ భవనానికి మరమ్మతు చేపట్టాలని ఇక్కడి సిబ్బంది కోరుతున్నారు. కురుస్తున్న భవనంతో ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.